ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సిద్దిపేట
20
శనివారం 12 ఆగస్టు 2017




గజ్వేల్ ఆర్డీవో కార్యాలయంలో ఎంపీడీవో, ఏపీవోలతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ వెంకట్రామారెడ్డి

హరితహారం విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే

వేటు తప్పదు

- కలెక్టర్ పి.వెంకట్రామారెడ్డి
- విధుల్లో నిర్లక్ష్యం వహించిన మిరుదొడ్డి ఏపీవో శంకర్ సస్పెన్షన్

4



గజ్వేల్‌కూ డ్రగ్స్!

- గజ్వేల్‌ను ఆవహించిన డ్రగ్స్ భూతం
- పలువురు విద్యార్థులకు వ్యసనంగా మారిన వైనం!
- హైదరాబాద్ నుంచి గజ్వేల్‌కు రవాణా
- శివారు ప్రాంతాలు అడ్డాగా చేసుకుని డ్రగ్స్ తీసుకుంటున్న యువకులు
- ఇప్పటికే పలువురిపై నిఘా పెట్టిన పోలీసులు!


5



ఫైల్

వినూత్నం..ఉత్తరాల ఉద్యమం

బహిరంగ మలవిసర్జనపై నడుం బిగించిన విద్యార్థులు



మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, వాటి ప్రాధాన్యాన్ని పోస్టుకార్డుపై రాసిన విద్యార్థి

- జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలకు చేరిన 55 వేల పోస్టుకార్డులు
- మరుగుదొడ్ల నిర్మాణం తప్పనిసరిపై విద్యార్థులకు అవగాహన
- 'స్వచ్ఛభారత్'లో భాగంగా 'స్వచ్ఛసిద్దిపేట' జిల్లాగా మార్చడానికి కార్యాచరణ

5

'స్వచ్ఛభారత్'లో భాగంగా బహిరంగ మలమూత్రవిసర్జనపై విద్యార్థులు నడుంబిగించారు. మరుగుదొడ్డి నిర్మించుకోని వారికి విద్యార్థులు ఉత్తరాలు రాసి వారిలో చైతన్యం తీసుకొచ్చేందుకు కలెక్టర్ వెంకట్రామారెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి కృష్ణారెడ్డి వినూత్న ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. మంత్రి హరీశ్‌రావు కృషితో సిద్దిపేట నియోజకవర్గం ఇప్పటికే వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకొని రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచింది. జిల్లావ్యాప్తంగా అందరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని అందుకు ప్రభుత్వం రూ.12 వేలు అందిస్తుందని అధికారులు, నాయకులు గ్రామస్థాయిలో ప్రచారం నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నారు. ఈ ప్రచారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు విద్యార్థుల ద్వారా తమ తమ బంధువుల ఇళ్లలో మరుగుదొడ్లులేని వారికి మరుగుదొడ్డి నిర్మించుకోకపోతే కలిగే అనర్థాలపై, ఆరోగ్యపరంగా ఎదురయ్యే ఇబ్బందులపై ఉత్తరాల ద్వారా తెలిపేందుకు గురు, శుక్రవారం జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు, వ్యాసరచన, ఉపన్యాస, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు.



ఉత్తరాలు రాస్తున్న విద్యార్థులు



నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం

ప్రాజెక్టుల నిర్మాణంపై చిత్తశుద్ధి లేకనే

ప్రతిపక్షాలపై విమర్శలు

19

- రీడిజైనింగ్ పేరుతో కాలం వెళ్లదీస్తున్న ప్రభుత్వం
- మల్లన్నసాగర్ రైతులకు ఎకరాకు రూ.12 లక్షలు ఇవ్వాలి
- తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి

అభివృద్ధికి దిక్సూచి

ఇర్కోడ్

- గ్రామస్థుల పట్టుదల, స్థానిక నాయకుల కృషి ఫలితం
- గ్రామపంచాయతీ భవనం, సీసీ కెమెరాలు, గిడ్డంగి, సామూహిక గొర్రెల షెడ్డు ఏర్పాటు
- నేడు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న భారీ నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు

వివరాలు 20లో



చికిత్స పొందుతున్న చిన్నారులు

వికటించిన అల్బెండజోల్ మాత్రలు?

- మర్రిముచ్చాలకు చెందిన పలువురు విద్యార్థులకు అస్వస్థత
- సిద్దిపేట ఎంసీహెచ్‌కు తరలింపు
- డీఈసీ మాత్రలు కలిపి వేయడంతోనే వికటింపు?

3 లో

ఇంటర్వ్యూ



భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి

• వెంకటేశ్వర్‌రావు,
మెదక్ జిల్లా భూగర్భజల వనరుల అధికారి

మెదక్: మెదక్ జిల్లాలో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని జిల్లా భూగర్భ జల వనరుల అధికారి వెంకటేశ్వర్‌రావు పేర్కొన్నారు. పలు విషయాలపై ఆయన ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు.

జిల్లాలో భూగర్భజలాలు పరిస్థితి ఏవిధంగా ఉంది ?

చాలా వేగంగా భూగర్భజల మట్టాలు పడిపోతున్నాయి. గతనెలతో పోలిస్తే 50 సెంటీమీటర్ల వరకు జలాలు భూగర్భంలోకి వెళ్లిపోయాయి. జిల్లాలో రైతులు ప్రధానంగా వరిపంట వేయడం ఇందుకు ఓ కారణం. ఈ పంటకు నీరు అధికమొత్తంలో పారించాలి. నీటి వినియోగం ఎక్కువైతే సాధారణంగా భూగర్భజలాలు తగ్గిపోతాయి. మెదక్ జిల్లాలో వ్యవసాయసాగు మూడొంతులు బోరుబావులపైనే ఆధారపడడం వల్లే ఈ దుస్థితి.

ఈ పరిస్థితుల్లో రైతులు ఏ పంటలు సాగు చేయాలి ?

వరికి ప్రత్యామ్నాయంగా చాలా పంటలు వేసుకోవచ్చు. ఆరుతడి పంటలకు నీటి వినియోగం చాలా తక్కువ అవసరముంటుంది. కాబట్టి కూరగాయల సాగుపై రైతులు దృష్టి కేంద్రీకరించాలి.

ప్రభుత్వం వ్యవసాయానికి నిరంతర విద్యుత్‌ను అందిస్తోంది. దీంతో నీటి ఇబ్బందులు తగ్గవా ?

సమస్య అంతా ఇక్కడే ఉంది. రైతులు అనేక చోట్ల ఆటోమెటిక్ స్టాటర్లు వ్యవసాయబోరుబావుల వద్ద ఏర్పాటు చేసుకోవడంతో నిరంతరంగా బోరు నుంచి నీరు ప్రవహిస్తూనే ఉంటుంది. తద్వారా నీటిమట్టాలు తగ్గిపోతున్నాయి. అవసరానికి మించి నీటిని వినియోగించడం వల్ల భూగర్భజలాలు తగ్గుతున్నాయి.

బోరుబావుల తవ్వకాలను నిషేధిస్తున్నారా ?

ఇప్పటికే సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో బోరుబావుల తవ్వకాలపై నిషేధం అమలులో ఉంది. వాల్టా చట్టం ప్రకారం తప్పనిసరి పరిస్థితుల్లో బోరు వేయడానికి భూగర్భజలాల శాఖ ద్వారా కూడా అనుమతి పొందాల్సి ఉంటుంది. మెదక్ జిల్లాలో కూడా బోరుబావులను నిషేదించాల్సిందిగా కలెక్టర్‌కు విన్నవించాం.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను మీ శాఖ ఆధ్వర్యంలో ఏవిధంగా వినియోగిస్తున్నారు ?

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో జిల్లా వ్యాప్తంగా ఉచితంగా దళిత, గిరిజన రైతులకు బోరుబావులు వేస్తున్నాం. అయితే దళిత గిరిజనులు ఈ పథకాన్ని ఎక్కువగా వినియోగించుకోవడం లేదు. అయినప్పటికీ ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్ అధికారులు, సిబ్బంది రైతులను చైతన్యం చేసి బోరు బావులు వేయిస్తున్నారు.

సంగారెడ్డి మండలం పోతిరెడ్డి పల్లి చౌరస్తాలోని ఓ గార్డెన్‌లో యోగాలో శిక్షణ ఇస్తున్న యోగా గురువు శివరాంసింగ్ (కుడి నుంచి రెండో వ్యక్తి) (ఫైల్)



ఆదర్శం

యోగా గురువు

సేవలో మెరుగు

• మిలటరీ, రెవెన్యూశాఖలో నిజాయితీగా విధుల నిర్వహణ
• జిల్లాలో యోగా ఉచిత శిక్షణ శిబిరాల ఏర్పాటు
• పతంజలి ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు
• మూడు వేల మందికి పైగా శిక్షణ
• ఆదర్శంగా నిలుస్తోన్న శివరాం సింగ్

ఆయన యోగా గురువు. ఉచితంగా యోగా విద్యను అందిస్తున్నారు. ఈయన ఇదొక్కటే కాదు.. సమాజానికి అవసరమయ్యే పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. రైతులను సేంద్రియ సాగు విషయంలో చైతన్యపరుస్తున్నారు. గ్రామస్థులంతా పరిసరాల పరిశుభ్రత పాటించేలా చేశారు. ఇక మద్యపానం, ధూమపానం వంటి వాటికి ఊరంతా దూరంగా ఉండేలా చేశారు. యోగా ట్రస్ట్‌కు తన నాలుగెకరాల పొలాన్ని దానంగా ఇచ్చాడు. ఇలాంటి ఉన్నత లక్షణాలు కలిగిన శివరాం సింగ్‌పై ప్రత్యేక కథనం.

సంగారెడ్డి రూరల్ : శివరాంసింగ్‌ది ఉమ్మడి జిల్లా పెద్దశంకరంపేట కొల్లపల్లి గ్రామం. పీయూసీ పూర్తి చేసిననంతరం 20 ఏళ్ల ప్రాయంలో 1969లో ఆర్మీలో చేరారు. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జవాన్‌గా చేరి దేశానికి సేవలు చేశారు. మిలటరీలో 1973 వరకు విధులు నిర్వహించారు. తిరిగి సొంత గ్రామానికి చేరుకున్నారు. 1974లో ఉమ్మడి మెదక్ జిల్లా నర్సాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగంలో చేరి సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారు. 1977 వరకు నర్సాపూర్, జోగిపేట, నారాయణ్‌ఖేడ్ ప్రాంతాల్లో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా, 1996లో డిప్యూటీ తహసీల్దార్‌గా సేవలందించారు. 1981లో కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. సమర్థంగా విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందారు. 2006లో పదవీవిరమణ పొందారు.

హరిద్వార్‌లో ప్రత్యేక శిక్షణ

ఉద్యోగం చేసే సమయంలోనే 2005లో హరిద్వార్‌లో యోగా గురువు రాందేవ్‌బాబా వద్ద యోగాసనాల్లో 11 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ పొందారు. శివరాంసింగ్‌లో యోగాపై ఉన్న ఆసక్తి, పట్టుదలను చూసిన రాందేవ్‌బాబా ఉమ్మడి మెదక్ జిల్లాలో పతంజలి యోగా పీఠ్ ఆధ్వర్యంలో ఉచిత యోగా శిక్షణ శిబిరాలు నిర్వహించాలని సూచించారు. అప్పటి నుంచి తన నివాసంలోనే ఉదయం 6 నుంచి 8 వరకు, సాయంత్రం 5 నుంచి 7 వరకు ఉచిత యోగా శిక్షణ అందించారు. పదవీ విరమణ పొందిన తర్వాత పూర్తి స్థాయి సమయాన్ని కేటాయించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పర్యటించి ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి ఉచితంగా యోగా విద్యను అందిస్తున్నారు. ఇప్పటి వరకు సుమారు 2600 మందికి పైగా శిక్షణ నందించారు. వీరిలో యోగాపై ఆసక్తి గలవారిని ఎంపిక చేసి యోగా ప్రశిక్షక్‌లుగా తీర్చిదిద్దారు. శివరాంసింగ్ సేవలను గుర్తించిన యోగా గురువు రాందేవ్‌బాబా 2015లో పతంజలి యోగా పీఠానికి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.

ట్రస్ట్‌కు 4 ఎకరాల స్థలం

శివరాం సింగ్ తన స్వంత గ్రామం కొల్లపల్లిలో నాలుగెకరాల భూమిని పతంజలి యోగా ట్రస్ట్‌కు ఉచితంగా అందజేశారు. తన గ్రామంలో యోగా తరగతులు నిర్వహిస్తూనే మద్యపానం, ధూమపానం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగించి ప్రజలను చైతన్యం చేస్తున్నారు. శివరాం సింగ్ మద్యం తాగడం వల్ల మనిషికి ఎంత నష్టం కలిగిస్తుందనే విషయాలను నిత్యం వివరిస్తుండడంతో ఇప్పటికీ ఈ గ్రామంలో మద్యాన్ని తాగడం కానీ విక్రయించడం కానీ చేయరని గ్రామస్థులు తెలిపారు. అదేవిధంగా పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ అందరినీ చైతన్యపరిచారు. ఊరిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దారు.

సేంద్రియ ఎరువులపై అవగాహన

పంటలకు సేంద్రియ ఎరువులను ఉపయోగిస్తే కలిగే లాభాలపై రైతులకు అవగాహన కల్పించారు. శివరాం సింగ్. సహజసిద్ధమైన సేంద్రియ ఎరువులను వినియోగిస్తేనే పంటలకు బలం చేకూరి పౌష్టికాహారం లభిస్తుందని రైతులను చైతన్యపరిచారు. ప్రస్తుతం మార్కెట్‌లో లభించే నిత్యావసర వస్తువులు అన్ని రసాయనాలతో తయారు చేసిన విదేశీ సరుకులే కావడం వల్ల మానవులు తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఈయన అభిప్రాయం. సహజసిద్ధమైన వనమూలికలతో చేసిన వస్తువులను వినియోగిస్తే దుష్ప్రభావాలు ఉండవటున్నారు శివరాం సింగ్.

యోగాతో దీర్ఘకాలిక వ్యాధులు దూరం



యోగాసనాలు చేస్తూ గోపంచికం సేవిస్తే దీర్ఘకాలిక వ్యాధులు దూరం అవుతాయి. వీటిని ఆచరిస్తే క్యాన్సర్ వ్యాధి బారి నుంచి తప్పించుకోవొచ్చు. కొందరికి ఇలాంటి చికిత్సలు అందించి వ్యాధిని నయం చేశాం. యోగాసనాలతో కేవలం ఆరోగ్యమే కాదు ఓర్పు, సహనం, నిగ్రహశక్తి పెరిగి కోపం దూరమై చెడు వ్యసనాలను వదిలేస్తారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఉచిత యోగా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నా. ఆరోగ్యవంతమైన జీవితానికి రోజు గంట సమయాన్ని కేటాయించి యోగా చేస్తే చాలు.

– శివరాంసింగ్, యోగా గురువు

కాలపరిమితి ముగిసిన జీవోలను సవరించాలి

• రాజయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి

ఉద్యోగపర్వం



సంగారెడ్డి రూరల్ : కాలపరిమితి ముగిసిన 52 రకాల జీవోలను సవరించాలి. తెలంగాణ రాష్ట్రం వస్తే తమ బతుకులు బాగుపడతాయని భావించిన కార్మికుల బతుకుల్లో మాత్రం ఎలాంటి మార్పు రాలేదు. కొత్త పరిశ్రమలు వచ్చి నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని భావించాం. కానీ ఉన్న పరిశ్రమలను కాపాడకపోవడంతో వేలాది మంది కార్మికులు రోడ్డున పడుతున్నారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ.18 వేలు అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించకుండా శ్రమదోపిడికి పాల్పడుతున్న పరిశ్రమ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి. కనీస వేతనాల జీఓలను సవరించడం వల్ల ప్రభుత్వంపై ఎలాంటి భారం పడదు. అయినా ఎందుకు సవరించడం లేదో అర్థంకావడం లేదు. పరిశ్రమ యాజమాన్యాల ద్వారా ముడుతున్న ముడుపులకు తలొగ్గి యాజమాన్యాలకు తొత్తులుగా మారి కాలపరిమితి ముగిసి ఆరు సంవత్సరాలు పూర్తయినా జీఓలను సవరించడం లేదు. కార్మికుల పక్షాన సీఐటీయూ పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉంది.

శివుడిని దర్శిస్తే అందరు దేవుళ్లను దర్శించుకున్నట్లే !

• వీరభద్రయ్య, వర్గల్ స్వయంభూ శంభులింగేశ్వరాలయ అర్చకుడు

భక్తి

వర్గల్ : శివాలయాన్ని దర్శించినట్లయితే అందరి దేవుళ్లని దర్శించుకున్నట్లే . శివాలయంలో ఉండే శివలింగానికి 5 ముఖాలు ఉంటాయి. అందులో నాలుగు ముఖాలు నాలుగు దిక్కులను చూస్తుంటే ఐదో ముఖం మాత్రం ఊర్ధ్వముఖమైన ఆకాశం వైపు చూస్తుంది. శివాలయంలో ఏ దిక్కువైపునైనా కూర్చొని పూజ చేయవచ్చు. పశ్చిమాభి ముఖమైన శివాలయం అత్యంత మహిమ కలిగినది. కోరిన కోరికలను తీర్చేది పశ్చిమాభిముఖమైన శివాలయం. శివలింగానికి ఎదురుగా ఉన్న ద్వారం పశ్చిమం వైపు ఉన్న, శివలింగం పశ్చిమం వైపు చూస్తున్న దానిని సద్యోజాతజాత శివలింగం అంటారు. అలాంటి శివలింగాన్ని దర్శించుకున్నట్లయితే ఓం సద్యోజాతజాత ముఖాయ నమః అని అనాలి. ఆలయంలో శివలింగం తూర్పు ముఖం ఉంటే దాన్ని తత్పురుష ముఖం అని అంటారు. దక్షిణం వైపు చూసే శివలింగాన్ని దక్షిణమూర్తి స్వరూపంగా చూడమన్నారు. ఆ ముఖాన్ని ఆఘోర ముఖం అంటారు. ఉత్తర వైపు చూసే శివలింగాన్ని వాసుదేవ ముఖం అంటారు. ఇక చివరి ముఖం శివలింగం ఆకాశంవైపు చూడటం. దీన్ని ఈశాన ముఖం అనికూడ అంటారు. శివలింగానికి ఉన్న నాలుగు వైపుల నాలుగు ముఖాలను దర్శించుకున్న తర్వాతే ఈశాన ముఖ దర్శనం చేసుకోవాలి.



వికటించిన ‘ఆల్బెండజోల్’?

● మర్రిముచ్చాలకు చెందిన పలువురు విద్యార్థులకు అస్వస్థత

● సిద్దిపేట ఎంసీహెచ్‌కు తరలింపు

చేర్యాల: జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కొమురవెల్లి మండలం మర్రిముచ్చాల గ్రామ ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు శుక్రవారం పంపిణీచేసిన ఆల్బెండజోల్, డీఈసీ మాత్రలు వికటించడంతో పలువురు అస్వసతకు గురయ్యారు. ఆల్బెండజోల్ మాత్రలను గురువారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీచేయగా, మర్రిముచ్చాలలో మాత్రం వైద్య సిబ్బంది శుక్రవారం నులిపురుగుల నివారణ మాత్రలతో పాటు బోధకాలకు సంబంధించిన డీఈసీ మాత్రలను కలిపి మధ్యాహ్నం వేశారు. దీంతో ఆంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులు రోహిత్, శరణ్య, శివ, శశాంక్, భాను, ప్రాథమిక పాఠశాలకు చెందిన నందిని, శివచరణ్, శతిక, రశ్మిత, రంజిత్, భరత్, నగేశ్, రక్షిత పాఠశాల అనంతరం ఇంటికి చేరుకున్న కాసేపటికే వాంతులతో అస్వస్థతకు గురయ్యారు. ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెంటనే చేర్యాల ప్రభుత్వాస్పత్రికి తీసుకువచ్చారు. ప్రాథమిక చికిత్స చేసిన వైద్యులు ఉన్నత పరీక్షలకు సిద్దిపేట ఎంసీహెచ్‌కు తరలించమని తెలిపారు. సిద్దిపేట ఎంసీహెచ్‌లో చేర్పించగా ప్రస్తుతం చిన్నారులు చికిత్స పొందుతున్నారు. కాగా, ఆల్బెండజోల్ మాత్రలకు తోడు డీఈసీ మాత్రలు వేయడంతోనే డోస్ పెరిగి వికటించిందని పలువురు అంటున్నారు. చెబుతున్నారు. కాగా డీఎంవో సూచన మేరకే తాము డీఈసీ మాత్రలు ఇచ్చామని వైద్య సిబ్బంది చెబుతున్నారు. ప్రజారోగ్యంపట్ల నిర్లక్ష్యం వహించిన వైద్యాధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




సిద్దిపేట ఎంసీహెచ్‌లో చికిత్సపొందుతున్న చిన్నారులు

ఎన్‌హెచ్‌ఎం, ఆర్‌బీఎస్‌కే నియామక జాబితా రెడీ

● వైద్య శాఖ జిల్లా వెబ్‌సైట్‌లో వివరాలు

సిద్ది పేట కల్చరల్: జాతీయ ఆరోగ్య కార్యక్రమం(ఎన్‌హెచ్‌ఎం), రాష్ట్రీయ బాల సురక్ష (ఆర్‌బీఎస్‌కే) కార్యక్రమాలకు నియమించబడిన వైద్య అధికారులు, చిన్న పిల్లల వైద్యులు, ఆయుష్ వైద్యాధికారులు, స్టాప్ నర్సులు, ఏఎన్‌ఎం, అకౌంట్‌టెంట్, డాటా ఎంట్రీ ఆపరేటర్, థియేటర్ అసిస్టెంట్, ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్లకు ఎంపికయిన అభ్యర్థుల జాబితాను జిల్లా వెబ్‌సైట్ www.siddipet.telangana.gov.in యందు ఉంచినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ప్రవీణ్‌చందర్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల్లో ఈనెల 17న మెడికల్ ఆఫీసర్స్, స్టాఫ్ నర్సులు, 18 న మిగతా క్యాడర్స్ మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రభుత్వ సిద్దిపేట ఆసుపత్రి వద్ద నిర్వహించే కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని సూచించారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో హాజరుకావాలని ఆయన సూచించారు.

గురుకుల టీచర్స్ మెయిన్స్ కోచింగ్ ప్రారంభం

సిద్ది పేట మునిసిపాలిటీ: ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న గురుకుల ఉపాధ్యాయుల భాషా పండితుల మెయిన్స్ పరీక్షలకై జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో ఉచిత కోచింగ్ సెంటర్‌ను ప్రారంభిం‌చనున్నట్లు సంస్థ డైరెక్టర్ రాములు తెలిపారు. 16న ప్రారంభమయ్యే తరగతులకు ఇటీవల నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన, అలాగాఏ వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. తెలుగు, హిందీ, ఆంగ్లం భాషా పండితుల మెయిన్స్ పరీక్షల్లో శిక్షణకోసం వచ్చే అభ్యర్థులకు మధ్యాహ్న భోజన వసతి, లైబ్రరీ సౌకర్య సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. వివరాలకు 9985434941 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

● పరిస్థితి విషమం, గాంధీకి తరలింపు



గాయాలతో పడివున్న బాలయ్య

వర్గల్: వర్గల్ మండలం గౌరారం-పాములపర్తి రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నీరుడి బాలయ్య(28) అనే యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. నెంటూర్ గ్రామానికి చెందిన బాలయ్య శుక్రవారం ఉదయం మర్కూక్ మండలం యూసుఫ్‌ఖాన్‌పల్లిలోని బంధువుల ఇంటికి శుభకార్యానికి వెళ్లి తిరిగి బైక్‌పై వస్తున్నాడు, గౌరారం-పాములపర్తి శివారులోకి రాగానే బైక్ అదుపు తప్పి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టింది. దీంతో బాలయ్య తలకు బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావమయింది. 108 అంబులెన్స్‌లో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి

పటాన్‌చెరు రూరల్: పాశమైలా రంలో శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అస్త్రా పవర్ పరిశ్రమ వద్ద బైక్‌పై వెళ్తన్న యువకులను వెనుక నుంచి న్యూలాం డ్ పరిశ్రమకు చెందిన బస్సు అతి వేగంతో వచ్చి బైక్‌ను బలంగా ఢీ కొట్ట డంతో ఈ ప్రమాదం చోటు చేసు కుంది. బీడీఎల్ సీఐ వేణుగోపాల్‌రెడ్డి అందించిన వివరాల ప్రకారం నారాయణఖేడ్ మండలం చాంద్‌ఖాన్ పల్లికి చెందిన వెంకటేష్ (16) ఇంద్ర కరణ్ జీటీఎన్ పరిశ్రమలో పని చేస్తున్నాడు. ఇదే పరిశ్రమలో ఇస్నాపూర్‌లో నివాసముంటున్న రమేష్ కార్మికుడిగాను సాయిలు మేస్త్రీ గా పని చేస్తున్నారు. ఉదయం డ్యూటీకి సమయం మించి పోవటంతో సాయిలు తన స్నేహితుడి బైక్ తీసుకుని వెంకటేష్, రమేష్‌ను దింపటానికి వెళ్తున్నాడు. అస్త్రా పవర్ పరిశ్రమ వద్దకు రాగానే న్యూలాండ్ పరిశ్రమకు చెందిన బస్సు వెనుక నుంచి బలంగా ఢీకొట్టటంతో బైక్‌పై వెళ్తున్న ముగ్గురు కింద పడ్డారు. వెంకటేష్ మీద నుంచి బస్సు ముందు చక్రాలు వెళ్లటంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

నివేదిక ఇవ్వండి సౌకర్యాలు కల్పిస్తాం

● తడకపల్లి పాఠశాల నిర్వహణ బాగుంది

● నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ

సిద్ది పేట రూరల్: సిద్దిపేట మండలం తడకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహణా తీరుపై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి ప్రత్యేక ఓఎస్‌డీ శ్రీనివాస్, నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కనీస సౌకర్యలు లేకున్నా కార్పొరేట్‌కు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న పాఠశాలకు సహాయం చేయలన్న మంత్రి హరీశ్ రావు సూచన మేరకు ఓఎస్‌డీ, నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు శుక్రవారం రాత్రి పాఠశాలను సందర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గన్నె రాజిరెడ్డి నిర్వహనా తీరును అభినందించారు. రికార్డ్ నమోదు, విద్యార్థులు సాధిస్తున్న ఫలితాలు, క్రీడల్లో సాధించిన పతకాలు, ఉపాధ్యాయుల పని తీరు, తల్లిదండ్రులతో ఏర్పాటు చేసే సమావేశాలు, వారి సలహాలు, సూచనల అమలు వంటి తదితర అంశాల గురించి హెచ్‌ఎం వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాలకు అవసరమ్యే సౌకర్యాల నివేదిక ఇవ్వాల్సిందిగా హెచ్‌ఎంను కోరారు. క్రీడా సామగ్రి, సైన్సు, మ్యాథ్స్ లైబ్రరీకి అవసరమయ్యే సామగ్రిని సమకురుస్తామని వారన్నారు. పాఠశాల ఆవరణలో ఆడిటోరియంను నిర్మిస్తామని వారు హామీ ఇచ్చారు. కాగా, విద్యార్థులు లేనప్పుడు సందర్శించినందుకు వారు విచారం వ్యక్తం చేవారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తడకపల్లి పాఠశాలలో సంస్థ సభ్యులు

వైకల్యం ఉంది..పింఛన్ ఇవ్వండి

● వైకల్యమున్నట్లు సదరం సర్టిఫికెట్ అందకపోవడంతో పింఛన్‌కు హర్షవర్ధన్ దూరం

● ఆదుకోవాలని కలెక్టర్‌కు తల్లిదండ్రుల వేడుకోలు

చేర్యాల: చేతిలో స్కూల్ బ్యాగు పట్టుకుని పాఠశాలకు వెళ్లాల్లి ఉన్నా విధి వక్రీకరించడంతో నేలకే అంకితమయ్యాడు చేర్యాల మండలం కడవేరుగు గ్రామానికి చెందిన హర్షవర్ధన్. నిరుపేద కుటుంబమైన నీరటి విష్ణు-మాధవిల ఒక్కగానొక్క కుమారుడు హర్షవర్ధన్(7). అతను నడవలేని స్థితిలో ఉండటంతో ఆ దంపతులు కలవరపడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే వికలాంగుల ఫించన్‌కు సైతం హర్షవర్ధన్ నోచుకోకపోవడంతో ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు. వారికి హర్షవర్ధన్‌తో పాటు ఇద్దరు కూతుళ్లు కూడా ఉన్నారు. పుట్టుక నుంచి నరాల బలహీనతతో హర్షవర్ధన్ బాధపడుతున్నాడు. గాంధీ, నీలోఫర్‌తో పాటు ఇతర చిన్నపిల్లల ఆస్పత్రుల్లో చూపించగా, నరాల బలహీనత ఆపరేషన్ చేస్తే నయమవుతుందని వైద్యులు తెలిపారు. ఏడాదిన్నర క్రితం సుమారు రూ.1.50లక్ష అప్పులు చేసి ఆపరేషన్ చేయించినా అతడు నడవలేకపోయాడు. అయితే, రెక్కాడితేగాని డొక్కాడని ఆ కుటుంబంలో ఎవరో ఒకరు హర్షవర్ధన్ వద్ద ఉండాల్సి వస్తుండటంతో ఉపాధికోసం తంటాలు పడుతున్నారు. ప్రభుత్వం వికలాంగులకు అందిస్తున్న పింఛన్ కోసం పలుమార్లు దరఖాస్తు చేసుకున్నాడు. సదరం క్యాంపులకు హాజరైనా వైకల్యం లేదని తెలిపే ధ్రువీకరణ అందించలేదు. దీంతో పింఛన్‌కోసం ఇబ్బందులు పడుతున్నారు. నిబంధనల ప్రకారం సదరం సర్టిఫి కెట్ ఉంటేనే పింఛన్ మంజూరుచేస్తామని అధికా రులు చెప్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసు కుని పింఛన్ మంజూరుచేసి ఆదుకోవాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.




నడవలేని స్థితిలో హర్షవర్ధన్, పింఛన్ మంజూరు చేయాలని వేడుకుంటున్న తల్లిదండ్రులు

సర్పంచ్ తీరుకు నిరసనగా వార్డు సభ్యుల మూకుమ్మడి రాజీనామా



ఈవోఆర్డీకి రాజీనామా పత్రాలను అందిస్తున్న వార్డు సభ్యులు

సిద్ది పేట రూరల్: సిద్దిపేట మండలం తడకపల్లి గ్రామ సర్పంచ్ తీరుకు నిరసనగా వార్డు సభ్యులు మూకుమ్మడి రాజీనామా చేశారు. గ్రామంలో నిర్వహించే కార్యక్రమాల గురించి తమకు సమాచారం ఇవ్వడం లేదని విమర్శిస్తూ ఉప సర్పంచ్‌తో సహా మరో ఎనిమిది మంది వార్డు సభ్యులు రాజీనామాకు సిద్ధపడ్డారు. శుక్రవారం వార్డు సభ్యులందరు ముకుమ్మడిగా ఈవోఆర్డీ వేదవతికి వారి రాజీనామా పత్రాలను సమర్పించారు. కాగా, గ్రామంలో అక్రమ లేఆవుట్లపై గ్రామా పంచాయతీకి రావాల్సిన ఆదాయానికి సర్పంచ్ గండీ కొటుడుతన్నాడనేది ప్రధాన ఆరోపణగా ఆ గ్రామస్థులు అంటున్నారు.

‘యువత పెడదారిన పడితే ప్రమాదం’

దుబ్బాక: యువత పెడదారిన పడితే సమాజానికి ప్రమాదమని దుబ్బాక సీఐ నిరంజన్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డ్రగ్స్ నిషేధ అంశంపై ఆయన మాట్లాడారు. మత్తులో యువత జోగుతే దేశం ప్రమాదకరంగా మారుతుందన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడుపొద్దన్నారు. విద్యార్థులు సన్మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజునాయక్, లెక్చరర్లు, తదితరులు పాల్గొన్నారు.

18 నుంచి

స్థిరాస్తుల నష్టపరిహారం చెల్లిస్తాం

- భూ నిర్వాసితులకు ప్రభుత్వం అండ
- జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డి

గజ్వేల్అర్బన్: కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామాల ప్రజలకు స్థిరాస్తుల నష్టపరిహారాన్ని ఈ నెల 18వ తేదీ నుంచి చెల్లించనున్నట్లు జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డి తెలిపారు. ముంపు గ్రామాలైన మామిడ్యాల, బైలంపూర్, తానేదార్‌పల్లి గ్రామాల భూ నిర్వాసితులతో గజ్వేల్ ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. భూ నిర్వాసితుల నష్టపరిహారం విషయంలో ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచిందన్నారు. అదేమాదిరిగా స్థిరాస్తులకు సంబంధించిన నష్టపరిహారం విషయంలోనూ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. ప్రతి స్థిరాస్థిని ఇప్పటికే లెక్క కట్టామని, వాటికి సంబంధించిన గణాంకాలను పూర్తిచేసి నిర్వాసితులకు అందజేస్తామన్నారు. ఈ విషయంలో నిర్వాసితుల పక్షాన ప్రభుత్వం నిలుస్తుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. నిర్వాసితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎవ్వరికీ నష్టం కలుగకుండా ఒకటికి రెండుసార్లు విచారణ చేసి నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. ఆయన వెంట గజ్వేల్ ఆర్డీవో విజయేందర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ముంపు గ్రామాల రైతులు ఉన్నారు.

మాలలకు ప్రత్యేక కార్పొరేషన్ కావాలి

- వర్గీకరణ పేరుతో దళితులను విడదీయాలనే కుట్ర
- 23న 'చలో ఢిల్లీ' కార్యక్రమం
- మాలమహానాడు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు పి.సుధాకర్



సమావేశంలో మాట్లాడుతున్న పిల్లి సుధాకర్

సిద్దిపేట టౌన్: మాలలకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని మాలమహానాడు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు పిల్లి సుధాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మాల మృతవీరుల సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. 1997, ఆగస్టు 11న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాలలపై జరిగిన దాడుల్లో మృతిచెందిన శేషయ్య, నారాయణల వర్ధంతిని నిర్వహిస్తున్నామన్నారు. రాజ్యాధికారమే ధ్యేయంగా మాలలు పనిచేయాలన్నారు. వర్గీకరణ పేరుతో దళితులను విడదీయడానికి కుట్ర జరుగుతోందన్నారు. ఈ నెల 23న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సుధాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కౌన్సిలర్ సాకి ఆనంద్, సత్యనారాయణ, వెన్న రాజు, లక్ష్మి, బాలపోషయ్య, యాదగిరి, శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూల్‌లో

ఉచిత విద్యనందించాలి

- డీఈవోకు జర్నలిస్టుల వినతి

సిద్దిపేట కల్చరల్: జిల్లాలో జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారి పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్యానందించేందుకు సిద్దిపేట జిల్లా విద్యాశాఖాధికారి కృషి చేయాలని టీయూడబ్ల్యూజే - ఐజేయూ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కె.రంగాచారి కోరారు. ఈ విషయమై శుక్రవారం డీఈవో కృష్ణారెడ్డికి సిద్దిపేట ప్రాంత జర్నలిస్టులు వినతిపత్రాన్ని అందించారు. రంగాచారి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా పరిధిలోని సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, చేర్యాల, హుస్నాబాద్, బెజ్జంకి తదితర ప్రాంతాలతో పాటు మండల కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారన్నారు. రాష్ట్రంలోని సంగారెడ్డి, రంగారెడ్డి, సూర్యాపేట, జనగాం, నల్గొండతో పాటు పలు జిల్లాల్లో విద్యాశాఖాధికారులు జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యనందించడానికి ఉత్తర్వులు జారీ చేశారని ఆయన తెలిపారు. సిద్దిపేట జిల్లాలో కూడా ఉత్తర్వులు జారీ చేయాలని జిల్లా విద్యాధికారి కృష్ణారెడ్డిని కోరారు. వినతి పత్రాన్ని అందజేసినవారిలో పాండు, యాదవరెడ్డి, మజ్జు, సుభాష్, రమణరావు, జనార్ధన్, వెంకట్, నాగరాజు, జీకురు పరమేశ్వర్, సాజిద్ పాషా తదితరులు ఉన్నారు.



డీఈవో కృష్ణారెడ్డికి వినతిపత్రాన్నిస్తున్న జర్నలిస్టులు

'హరితహారం'లో నిర్లక్ష్యం వహిస్తే వేటు

- అధికారులకు జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డి హెచ్చరిక
- జియో ట్యాగింగ్‌లో జిల్లా వెనుకబాటుపై అసంతృప్తి
- డీఆర్డీవో, నలుగురు ఎంపీడీవోలతో హరితహారం ప్రత్యేక కమిటీ
- హరిత సైనికులకు దుస్తులు, సైకిళ్లు అందించేందుకు కృషి
- 15న చింతమడక ఎఫ్ఏకు అవార్డు, సన్మానం
- విధుల్లో నిర్లక్ష్యం వహించిన మిరుదొడ్డి ఏపీవో శంకర్ సస్పెన్షన్

గజ్వేల్ అర్బన్: హరితహారం పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదని జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డి ఎంపీడీవోలు, ఏపీవోలను హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం జిల్లాలోని ఎంపీడీవోలు, ఏపీవోలతో హరితహారం కార్యక్రమంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. హరితహారంలో భాగంగా మొక్కలకు ఏర్పాటు చేయనున్న జియో ట్యాగింగ్‌లో 33 శాతంతో జిల్లా వెనుకబడడంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లాను హరితహారంలో రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ముందుకెళ్తుంటే, జియో ట్యాగింగ్‌లో వెనుకబడడం ఏమిటని, అందుకు కారణాలు తెలపాలని ఆయన ఎంపీడీవోలు, ఏపీవోలను ప్రశ్నించారు.

ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు జియో ట్యాగింగ్ 90 శాతం పూర్తికాని ఎంపీడీవోలు, ఏపీవోలు కలెక్టరేట్‌లో జరిగే సమీక్షా సమావేశానికి హాజరుకావాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన మిరుదొడ్డి ఈజీఎస్ ఏపీవో శంకర్‌ను సస్పెండ్ చేశారు. జియో ట్యాగింగ్‌లో జిల్లాలోనే సిద్దిపేట మండలం 94 శాతంతో ప్రథమ స్థానంలో ఉండడం పట్ల ఎంపీడీవో సమ్మిరెడ్డి, ఏపీవో నర్సింహారావులను కలెక్టర్ అభినందించారు. అంతేకాకుండా జిల్లాలో రెండు, మూడు స్థానాల్లో నిలిచిన వర్గల్, కొండపాక మండలాల ఎంపీడీవోలను ప్రశంసించారు.

మొక్కల సంరక్షణ, జియో ట్యాగింగ్‌కు ప్రత్యేక కమిటీ

జిల్లాలో మొక్కల సంరక్షణతో పాటు ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేసేందుకు డీఆర్డీఏ సురేశ్‌బాబు, సిద్దిపేట, మిరుదొడ్డి, మద్దూర్, వర్గల్ మండలాల ఎంపీడీవోల ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీ ద్వారా గ్రామాల్లో నియమించిన హరిత సైనికులకు కిట్, బ్యాడ్జి, దుస్తులు, సైకిళ్లను వారం, పది రోజుల్లో అందించేందుకు కృషి చేస్తామన్నారు. జియో ట్యాగింగ్‌ను వేగవంతం చేయడంతో పాటు ప్రతి మొక్క సంరక్షణకు ఈ కమిటీ సభ్యులు సలహాలు, సూచనలు ఇస్తారన్నారు. జియో ట్యాగింగ్‌లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు.



ఎంపీడీవో, ఏపీవోలతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ వెంకట్రామారెడ్డి

15న చింతమడక ఫీల్డ్ అసిస్టెంట్‌కు సన్మానం

సిద్దిపేట మండలం చింతమడక గ్రామానికి చెందిన ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ అమర్‌ను ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సన్మానించి, అవార్డును అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. చింతమడకలో 75 వేల మొక్కలను నాటడంతో పాటు సంరక్షణ చేస్తున్నందుకు అమర్‌ను అభినందిస్తూ అవార్డును అందజేయనున్నట్లు చెప్పారు. పని తీరులో ప్రతిభ కనబరిచిన ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో డీపీవో సురేష్‌బాబు, హార్టికల్చర్ డీడీ రామలక్ష్మి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ఈ-పాస్'తో రేషన్ సరుకుల పంపిణీ

- వేలిముద్రలు నమోదు కానివారికి ప్రతి నెలా 20వ తేదీ తరువాత అందజేత
- 40 వేల ఈ-పాస్ లావాదేవీలు పూర్తి
- ఇకపై రోజుకు 15 వేలు జరిగేలా చర్యలు
- జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు

చేర్యాల: ప్రజలకు పారదర్శకంగా రేషన్ సరకులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఈ-పాస్ విధానాన్ని అమలుచేస్తోందని జిల్లా పౌరసరఫరాల అధికారి(డీఎస్‌వో) వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలోని 7, 12 నెంబర్ల రేషన్ షాపుల్లో ఈ-పాస్ విధానం ద్వారా లబ్ధిదారులకు సరుకుల పంపిణీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ-పాస్ విధానం ద్వారా రేషన్ డీలర్ నిర్వహించడంతో పాటు అసలైన లబ్ధిదారులకు రేషన్ సరుకులు అందుతాయని, తద్వారా సరుకులు పక్కదోవ పట్టడానికి ఆస్కారం ఉండదన్నారు. రేషన్ కార్డుదారుల్లో ఎవరో ఒకరు వేలిముద్ర వేసి సరుకులు తీసుకోవచ్చన్నారు. వేలిముద్ర తీసుకోవడం లేదని డీలర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ నిరాకరించకూడదని, అన్ని చేతివేళ్లనూ పరిశీలించాలని, తరువాత కూడా నమోదుకాని వారి వివరాలు తెలియజేయాలన్నారు. ఈ విషయమై లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని, వృద్ధులు, ఇతరుల వేలిముద్రలు నమోదు కాకపోతే ప్రతి నెలా 20వ తేదీ తరువాత నిర్ణీత అధికారి వేలిముద్ర ఆధారంగా సరుకులు అందజేస్తామని డీఎస్‌వో వివరించారు. రేషన్ డీలర్లు సంయమనం పాటించాలని, ఇష్టారాజ్యంగా దుకాణాలు మూసివేయకూడదని, ప్రతిదీ ఆన్‌లైన్‌లో నిక్షిప్తమైన తరుణంలో ఎవరు మూసివేశారు, అందుబాటులో ఉన్నదెవరు అన్న విషయం తెలిసిపోతుందన్నారు. జిల్లాలోని 486 రేషన్ షాపులకు గోదాముల నుంచి బియ్యం తరలింపు జరిగిందని, సాంకేతిక లోపం వల్ల జాప్యం జరుగుతున్నందున ఈ నెల 25వ తేదీ వరకు సరుకుల పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు.



మార్కెట్ యార్డులో మాట్లాడుతున్న డీఎస్‌వో

ఇప్పటివరకు జిల్లాలో 50 వేల ఈ-పాస్ లావాదేవీలు జరిగాయని, ఇకపై నిత్యం 15వేల చొప్పున జరిగేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. వేలిముద్రలు నమోదు కానివారు యెడల నిర్లక్ష్యం వహించే డీలర్లపై చర్యలు తప్పవన్నారు. సరుకుల తూకం విషయాన్ని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద తప్పనిసరిగా చూసుకోవాలని, డీలర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోబోతుందన్నారు. అనంతరం స్థానిక సివిల్ సప్లయీస్ గోదాంను సందర్శించిన వెంకటేశ్వర్లు సరుకుల నిల్వతో పాటు రికార్డులను పరిశీలించారు.

విద్యార్థులు 'ర్యాగింగ్'కు బానిసకావొద్దు

- చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి భవాని

సంగారెడ్డి రూరల్: ర్యాగింగ్ భూతానికి బానిసలై బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి భవాని విద్యార్థులకు సూచించారు. సంగారెడ్డిలోని మహిళా డిగ్రీ కళాశాల, గాంధీ సెంటినరీ పాఠశాలలో శుక్రవారం చట్టాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కళాశాలల్లో సీనియర్ విద్యార్థులు జూనియర్లను ర్యాగింగ్‌తో ఇబ్బందులకు గురిచేస్తే శిక్షార్హులవుతారని, జైలు జీవితం గడపాల్సి వస్తుందని హెచ్చరించారు. యువత చెడు వ్యసనాలకు, మత్తు మందులకు దూరంగా ఉండాలన్నారు. బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాక్షించారు. విద్యార్థినులు లైంగిక వేధింపులకు గురికాకుండా పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.




అవగాహన సదస్సులో మాట్లాడుతున్న భవాని

ఈ కార్యక్రమంలో న్యాయవాది రామారావు, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అనిత, గాంధీ సెంటినరీ పాఠశాల ప్రిన్సిపాల్ రాచన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'పుట్టిన బిడ్డకు ముర్రుపాలివ్వాలి'

అల్లాదుర్గం: పుట్టినబిడ్డకు గంటలోపు తల్లి ముర్రుపాలు తాగిస్తే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని, ఆ పాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని డీటీడబ్ల్యూవో జ్యోతిపద్మ సూచించారు. శుక్రవారం అల్లాదుర్గంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ కృషితో మాతాశిశు మరణాల సంఖ్య తగ్గిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారంతో సత్ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. ఆరు నెలల పాటు ప్రతిరోజు 8 నుంచి 10 మార్లు బిడ్డకు తల్లి పాలిచ్చేలా చూడాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమీనుద్దీన్, ఐసీడీఎస్ ఇన్‌చార్జి సీడీపీవో రత్నమాల, అల్లాదుర్గం, టెక్మాల్, రేగోడ్, పెద్దంకరంపేట మండలాలకు చెందిన అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూది శ్రీకాంత్‌రెడ్డి

రానున్న కాలంలో టీఆర్ఎస్ భూస్థాపితం

- 2019లో అధికారంలోకి బీజేపీ

బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూది శ్రీకాంత్‌రెడ్డి

అక్కన్నపేట: కాంగ్రెస్, టీడీపీ ఇప్పటికే భూస్థాపితం చెందాయని రానున్న కాలంలో టీఆర్ఎస్ కు కూడా అదే పరిస్థితి వస్తుందని బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అక్కన్నపేటలో నిర్వహించిన బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్న రేళ్లు గడుస్తున్నా కేసీఆర్ ఇచ్చిన హామీ ఏ ఒక్కటీ కూడా నెరవేరడం లేదని ఆరోపించారు. దళితులకు మూడెకరాల భూమి, ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం రాష్ట్రంలో 1, 2 చోట్ల తప్ప ఎక్కడా అమలు కాలేదన్నారు. నిరుద్యోగులకు లక్షా ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించి ఇంత వరకు ఒక్క ఉద్యోగాన్ని భర్తీ చేయలేదన్నారు. కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యూల రైజ్ చేస్తామని ఇంతవరకు చేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం లక్ష ఇళ్లకు నిధులు మంజూరీ చేస్తే వాటిని వేరే పథకాలకు వాడుతూ ఇళ్లను నిర్మించడంలో అలసత్వం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలన తుగ్లక్‌ను తలపించే విధంగా ఉంద న్నారు. రైతులకు 24 గంటల కరెంటు అవసరం లేదని, 12 గంటలు ఇస్తే సరిపోతుందన్నారు. బీజేపీని గ్రామగ్రామాన బలోపేతం చేసేందుకు ప్రతికార్యకర్త కృషి చేయాలని కోరారు. సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్‌రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చ జిల్లా ప్రధానకార్యదర్శి రామంచ మహేందర్‌రెడ్డి, బీజేపీ అధికార ప్రతినిధి పెందోట అనిల్, బీజేపీ మండల శాఖ అధ్యక్షులు జనగామ వేణుగోపాల్‌రావు ఉన్నారు.

విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి 'ట్రిపుల్‌ఆర్'

సెప్టెంబర్ 30 వరకు ప్రత్యేక తరగతులు

వెల్దుర్తి: రాష్ట్ర ప్రభుత్వం సర్కారు పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు ప్రవేశపెట్టిన ట్రిపుల్‌ఆర్ పథకం వెల్దుర్తి మండలంలో ప్రారంభమైంది. దీని ద్వారా విద్యార్థులకు అభ్యాసనాభివృద్ధి కోసం చదవడం, రాయడం మ్యాథ్స్ (గుణకారం, భాగ హారం, సంకలనం, తీసివేత)లో అవగాహన పెంచేందుకు ఈ కార్యక్ర మాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు 60 రోజుల పనిదినాల్లో పాఠశాలల్లో కొనసాగిస్తున్నది. ప్రతి విద్యార్థీ ప్రతి సబ్జెక్టు చదువుకునేలా, రాయడంలో అవగాహన పెంచుతుంది. పాఠశాల లోని విద్యార్థుల సంఖ్యను బట్టి గ్రూపులుగా ఏర్పాటు చేసి వారికి ఒక్కో ఉపాధ్యాయుడిని నియమిస్తారు. ఇప్పటికే పాఠశాలల్లో ప్రత్యేక తరగ తులు ప్రారంభం కాగా పది రోజులకోసారి విద్యార్థులు నైపుణాన్ని తెలు సుకునేందుకు పరీక్షలు నిర్వహించాలని సర్కారు ఆదేశాలు జారీ చేసింది.

వినూత్నం.. ఉత్తరాల ఉద్యమం

- బహిరంగ మలవిసర్జనపై నడుంబిగించిన విద్యార్థులు
- జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలకు చేరిన 55 వేల పోస్టుకార్డులు
- మరుగుదొడ్ల నిర్మాణం తప్పనిసరిపై విద్యార్థులకు అవగాహన
- 'స్వచ్ఛభారత్'లో భాగంగా 'స్వచ్ఛసిద్దిపేట' జిల్లాగా మార్చడానికి కార్యాచరణ


ఉత్తరాలు రాస్తున్న విద్యార్థులు

సిద్ది పేట కల్చరల్ : బహిరంగ మలవిసర్జనపై విద్యార్థులు నడుంబిగించారు. మరుగుదొడ్డి నిర్మించుకోని వారికి విద్యార్థులు ఉత్తరాలు రాసి వారిలో చైతన్యం తీసుకొచ్చేందుకు కలెక్టర్ వెంకట్రామారెడ్డి, విద్యాశాఖాధికారి కృష్ణారెడ్డి వినూత్న ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. సిద్దిపేట నియోజకవర్గం ఇప్పటికే వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకొని రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచింది. జిల్లావ్యాప్తంగా కూడా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ప్రభుత్వం రూ.12 వేలు అందిస్తుందని అధికారులు,


పాఠశాలకు చేరిన ఉత్తరాలు

నాయకులు గ్రామ స్థాయిలో ప్రచారం నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నారు. ఈ ప్రచారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు విద్యార్థుల ద్వారా తమతమ బంధువుల ఇళ్లలో మరుగుదొడ్లులేని వారికి మరుగుదొడ్డి నిర్మించుకోక పోతే కలిగే అనర్థాలపై, ఆరోగ్యపరంగా ఎదురయ్యే ఇబ్బందులపై ఉత్తరాల ద్వారా తెలిపేందుకు గురు, శుక్రవారం జిల్లావ్యాప్తంగా ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు, వ్యాసరచన, ఉపన్యాస, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు.

ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

మరుగుదొడ్ల నిర్మాణం, వినియోగంపై విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠ శాలలో నిర్వహించిన ఉపన్యాసం, వ్యాసరచన, డ్రాయి ంగ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం రోజు మంత్రి హరీశ్ నుంచి ప్రశంసా ప త్రాలు అందజేయనున్నారు. ఉపన్యాస పోటీల్లో పలు వురు విద్యార్థులు మరుగుదొడ్ల నిర్మించుకోవడం కాదు, వాటిని తప్పకుండా వినియోగించాలని వారు చెప్పిన తీరు అందరినీ ఆలోచింపజేసింది.

విద్యార్థులు రాసిన ఉత్తరాలను పోస్టు చేస్తాం

మరుగుదొడ్డి నిర్మించుకోవాలని విద్యార్థులు రాసిన ఉత్తరాలను పోస్టాఫీస్ ద్వారా పంపిస్తామని విద్యా శాఖ అధికారులు తెలిపారు. విద్యార్థులు ఉత్తరాలల్లో రాసిన అంశాలు వారిలో చైతన్యం కలిగిస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఉత్తరాలల్లో విద్యార్థులు పలు సూచనలు కూడా రాశారని తెలిపారు.


వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థిని

'స్వచ్ఛభారత్'లో భాగంగా..

కృష్ణారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి



స్వచ్ఛభారత్‌లోభాగంగానే కలెక్టర్ పి.వెంకట్రామారెడ్డి ఆదేశాలమేరకు డీఆర్‌డీఏ, విద్యాశాఖ సమన్వయంతో ఈ వినూత్న కార్యక్రమం నిర్వహిస్తున్నాం. జిల్లాలోని పలు గ్రామాల్లో ఇప్పటికి కొందరు మరుగుదొడ్డి నిర్మించుకోకుండా బహిరంగ మలవిసర్జన చేస్తున్నారు. గ్రామస్థాయిలో బహి రంగ మలవిసర్జన ద్వారా కలిగే ఆరోగ్యపరమైన ఇబ్బందులపై మండల విద్యా ధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. మరుగుదొడ్లు నిర్మించుకోని వారిలో చైతన్యం తీసుకరావడానికి ఉత్తరాలద్వారా ఉద్యమం చేపట్టాం. ఈ ఉత్తరాల ద్వారా స్పందిస్తే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మరుగుదొడ్డి నిర్మించుకునేం దుకు ప్రభుత్వం అందించే రూ.12వేలు లబ్ధిదారుడికి అందజేస్తాం.

నా వంతుగా కృషి చేస్తున్నా : మౌనిక విద్యార్థిని, సిద్దిపేట



మరుగుదొడ్డి నిర్మించుకొని వాటిని వినియోగించేలా అవగా హన కల్పిస్తూ నా వంతు కృషి చేస్తున్నా. నేను, నా స్నేహితుల ద్వారా ఈ విషయంలో ప్రజల్లో అవగాహన కలిగించేందుకు బాధ్యతగా వ్యవహరిస్తున్నాను. బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరిస్తాను.

అవగాహన బాగుంది : ఫరీదా, విద్యార్థిని, సిద్దిపేట



బహిరంగ మలవిసర్జన వలన కలిగే అనర్థాలను ప్రజలకు తెలియజేసేందుకు అధికారులు, ఉపాధ్యాయులు మాకిచ్చిన ఉత్తరాల ఉద్యమం బాగుంది. సమాజంపై మాక్కూడా బాధ్యత పెంచినట్లయ్యింది. పరిశుభ్రతపై అవగాహన పెంచుతాం.

గజ్వేల్‌కూ డ్రగ్స్!

- ఆవహించిన డ్రగ్స్ భూతం
- పలువురు విద్యార్థులకు వ్యసనంగా మారిన వైనం!
- హైదరాబాద్ నుంచి గజ్వేల్‌కు తరలిస్తున్న ముఠాలు
- శివారు ప్రాంతాలు అడ్డాగా చేసుకుని డ్రగ్స్ తీసుకుంటున్న యువకులు
- ఇప్పటికే పలువురిపై నిఘా పెట్టిన పోలీసులు!

గజ్వేల్‌అర్బన్: గజ్వేల్‌లో మనోళ్లు క్షేమమేనా? అని తల్లిదండ్రులు ఆలోచించాల్సిన సమయం వచ్చేసింది. యూత్, ఇంజనీరింగ్, డిగ్రీ విద్యార్థులు, డ్రగ్స్‌కు అలవాటు పడ్డట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నుంచి పలువురు డ్రగ్స్ గజ్వేల్‌కు సరఫరా చేస్తూ విద్యార్థులకు విక్రయిస్తున్నట్లు సమాచారం. యువకులు, కళాశాల విద్యార్థులు శివారు ప్రాంతా లను అడ్డాగా చేసుకొని డ్రగ్స్ తీసుకుంటున్నారు. అంతేకాకుండా పలుఫాస్ట్‌ఫుడ్ సెంటర్లను అడ్డాగా చేసుకుని డ్రగ్స్ తీసుకుంటుండగా, ఈ తతంగానికి యజమానులూ సహకరిస్తున్నారు. ఈ దందాపై ఇప్పటికే పోలీసులు,


ఫైల్ ఫొటో

అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తుంది. పలువురిపై నిఘాను ఏర్పాటుచేసినట్లు సమాచారం.

గజ్వేల్ పట్టణంతో పాటు మండలంలో ఇంజనీరింగ్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్నారు. రోజు రోజుకూ పట్టణం విస్తరిస్తుండడంతో పాటు నయా కల్చర్‌తో పాటూ డ్రగ్స్‌కల్చర్‌కు కూడా అలవాటుపడు తున్నారు. ఆధునిక పోకడల నడుమ యువత పెడదోవ పట్టడంతో పాటు మద్యం, ధూమపానానికి అలవాటు పడ్డారు. ఈ క్రమంలోనే డ్రగ్స్‌కల్చర్ వైపు ఇంజనీరింగ్, డిగ్రీ విద్యార్థులతో పాటు పలువురు యువకులు అలవాటైనట్లు తెలుస్తోంది. ఒకరి నుంచి మరొకరు డ్రగ్స్ ఊబిలో చిక్కుకుంటున్నారు.

హైదరాబాద్ నుంచి దిగుమతి

హైద్రాబాద్ నుంచి పలువురు యువకులు డ్రగ్స్ తీసుకువచ్చి వ్యాపారం చేస్తున్నారు. సమాజంలో కొంత పలుకుబడి ఉన్న తల్లిదండ్రుల సుపుత్రులే ఈ దందాను యథేచ్చగా కొనసాగిస్తున్నట్లు సమాచారం. యూత్‌ను టార్గెట్‌గా చేసుకుని ఈ ముఠా సరుకును విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. ఫోన్లలో ఇతరులతో మాట్లాడేటపుడు ఎవరికీ అనుమానం రాకుండా కోడ్‌భాషను ఉపయోగిస్తున్నట్లు తెలుస్తుంది.


ఫైల్ ఫొటో

శివారు ప్రాంతాలే అడ్డా

పట్టణంలోని శివారు ప్రాంతాలను అడ్డాగా చేసుకుని యువత ఈ డ్రగ్స్‌ను సేవిస్తున్నట్లు సమాచారం. హుక్కా మిషన్లను కొనుగోలు చేసుకుని తెచ్చుకున్న యువత హుక్కాలో డ్రగ్స్‌ను కలుపుకుని సేవిస్తున్నారు. ముఖ్యంగా రాజిరెడ్డిపల్లిరోడ్, జూనియర్ కళాశాల మైదానం, పాండవుల చెరువులాంటి ప్రాంతాల్లో ఈ తతంగాన్ని పూర్తి చేస్తున్నట్లు తెలిసింది. మత్తుకు బానిసైన పట్టణానికి చెందిన ఓ యువకుడు ఇప్పటికే రెండుసార్లు ఆస్పత్రిపాలయ్యాడు. మరో వంద మంది యువకులు మత్తులో తూగుతున్నట్లు సమాచారం. అనుమానితులపై ఇప్పటికే పోలీసులు ఓ కన్నేసినట్లు వినికిడి.

సిద్దిపేట

బాలాజీ	లై
సీతారామాంజనేయ	ఫిదా
శ్రీనివాస	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి

సినిమాలు

దుబ్బాక

శ్రీనివాస	జయ జానకి నాయక

చేర్యాల

బాలాజీ	జయ జానకి నాయక



విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ



విద్యార్థులకు దుస్తులను అందజేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్

చేర్యాల: శుక్రవారం మండలంలోని వీరన్నపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ శ్రీనివాస్ ఏకరూప దుస్తులను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయనన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పల్లెపహాడ్‌లో



పల్లెపహాడ్‌లో దుస్తులను పంపిణీచేస్తున్న ఉపాధ్యాయులు

తొగుట: మండలంలోని పల్లెపహాడ్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంకట్రావుపేట కాంప్లెక్స్ హెచ్ఎం మధు, పాఠశాల హెచ్ఎం పెద్దికుమార స్వామి, ఉపాధ్యాయుల శ్రీనివాస్, లోకేష్, మహేందర్, సతీష్, ఉమాదేవి, లలితాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేటలో నోట్‌బుక్స్ పంపిణీ



ఎల్లారెడ్డిపేటలో నోటుబుక్స్‌ను పంపిణీచేస్తున్న స్వామి

ఎల్లారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలలోని 105 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన వేల్పుల స్వామి-నీలిమ దంపతుల కుమారుడు శశివదన్ 12వ జన్మదినం సందర్భంగా ఉచితంగా నోట్‌బుక్స్, పలకలను పంపిణీ చేశారు. క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతులు అందజేయడం కోసం మరో 2 వేల రూపాయలను హెచ్ఎం నరహరికి స్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ సర్పంచ్ సిరినేని గోవర్ధన్, రవీందర్, నర్సింలుగౌడ్, కుమార్ పాల్గొన్నారు.

స్వచ్ఛమైన నీటినందించడమే బాలవికాస లక్ష్యం

• ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బాపురెడ్డి

మిరుదొడ్డి: ప్రజలకు స్వచ్ఛమైన నీటినందించడమే బాల వికాస స్వచ్ఛంద సంస్థ లక్ష్యమని ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ బాలమోహన్‌రెడ్డి, మిరుదొడ్డి ఏఎంసీ చైర్మన్ బాపురెడ్డి అన్నారు. శుక్రవారం కొండాపూర్‌లో సంస్థ ఆధ్వర్యంలో మంచినీటి శుద్ధి కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలమణి, సంస్థ కో-ఆర్డినేటర్ ప్రసూన్‌రెడ్డి, సభ్యులు మల్లారెడ్డి, యాదగిరి, రత్నకర్, విజయలక్ష్మీ, రేణుక, రాజిరెడ్డి, రాధ, అమర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గడువులోగా ఇళ్ల నిర్మాణం పూర్తవ్వాలి

• ఎమ్మెల్యే రామలింగారెడ్డి

దుబ్బాక: ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి కాంట్రాక్టర్లకు సూచించారు. దుబ్బాకలో చేపట్టిన ఇళ్ల నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. అర్హులకే ఇళ్లను మంజూరుచేస్తామని ఆయన తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముచ్చటించి, విద్యాబోధన గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ ఎల్లారెడ్డి, సర్పంచులు జీడిపల్లి రవి, కైలాస్, నాయకులు రొట్టె రమేష్ తదితరులున్నారు.



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

హరితహారంపై నిర్లక్ష్యం వహిస్తే వేటు

• తొగుట ఎంపీడీవో రాజిరెడ్డి

తొగుట: హరితహారం పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులపై వేటు తప్పదని తొగుట ఎంపీడీవో రాజిరెడ్డి హెచ్చరించారు. హరితహారంలో భాగంగా శుక్రవారం తొగుట మండలం తుక్కాపూర్‌లో ఆయన మొక్కలను నాటి మాట్లాడారు. ప్రతీ గ్రామంలో 40 వేల మొక్కలను నాటడమే తమ లక్ష్యమని ఆయనన్నారు. మొక్కల సంరక్షణ గ్రామాధికారులు, ప్రజా ప్రతినిధులదేనన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయ్‌రెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, పంచాయితీ కార్యదర్శి జగన్‌మోహన్, ఈజీఎస్ సిబ్బంది యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



మొక్కకు నీరుపోస్తున్న ఎంపీడీవో, సర్పంచ్

చీకట్లో మగ్గుతున్న కార్మికుల కుటుంబాలు

• కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, తుక్కాపూర్ సర్పంచ్ విజయ్‌రెడ్డి

తొగుట: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కార్మికుల కుటుంబాలు ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో చీకట్లో మగ్గుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, తుక్కాపూర్ సర్పంచ్ చెరుకు విజయ్‌రెడ్డి మండిపడ్డారు. తుక్కాపూర్ ఎస్‌పీఎం సెంటర్ వద్ద వారి డిమాండ్ల సాధన కోసం తెలంగాణ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కార్మికులు చేపట్టిన దీక్షలు శుక్రవారం నాటికి 12వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు విజయ్‌రెడ్డి సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్పందించపోతే వారి పక్షాన ఎంతటి పోరాటాలకైనా వెనుకాడబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మికులు కుర్షిద్, నర్సింలు, విఠల్, ఎల్లం, రశాత్, రాజు, నాగయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు సంఘీభావం ప్రకటిస్తున్న విజయ్‌రెడ్డి

మరుగుదొడ్ల నిర్మాణానికి మహిళల ప్రతిజ్ఞ

మిరుదొడ్డి: ప్రతీ ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకునేలా అవగాహన కల్పిస్తామని ఐకేపీ సీసీలు భాస్కర్, మణెమ్మ, వైకుంఠం అన్నారు. ఈ విషయమై శుక్రవారం మిరుదొడ్డి ఐకేపీ కార్యాలయంలో మహిళా గ్రూపు సభ్యులచే ప్రతిజ్ఞ చేయించారు. మరుగుదొడ్డి నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 12వేల రూపాయాలను చెల్లిస్తున్నాయని వివరించారు. మరుగుదొడ్డిని వినియోగించి బహిరంగ మలవిసర్జనలేని గ్రామాలుగా తీర్చిదిద్దాలని వారు కోరారు.



ప్రతిజ్ఞ చేస్తున్న మహిళా గ్రూపు సభ్యులు

సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ కృషి

• పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి

చేర్యాల: మండలంలోని పెద్దరాజుపేట జడ్పీఎస్ఎస్‌లో శుక్రవారం టీఎస్ పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యూనియన్ జిల్లా అధ్యక్షుడు మల్లిగారి ఇంద్రసేనారెడ్డి నిర్వహించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ కృషిచేస్తున్నదని ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కొత్త నరేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రంగారావు, శ్రీనివాస్‌రెడ్డి, పెరక రాజయ్య, నవీన్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నాయకుల విగ్రహాలకు జల శుద్ధి



అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధిచేస్తున్న నాయకులు

దుబ్బాక: దుబ్బాకలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, లాల్ బహదూర్‌శాస్త్రీ, అల్లూరి సీతారామ రాజు, మహాత్మా గాంధీ విగ్రహాలకు ఎన్‌వైఎస్ నాయకులు జల శుద్ధిచేశారు. కార్యక్రమంలో నాయకులు విజయ్, రాజు, అరుణ్, హరీష్, రంజిత్, నవీన్, చింటూ, లింగం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



మల్లేశంను పరామర్శిస్తున్న నాగపురి రాజలింగం

చేర్యాల: కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఎం.ఆర్.మల్లేశం శుక్రవారం మాతృ వియోగం పొందారు. టీపీసీసీ మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య మల్లేశం కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించారు. మల్లేశం కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే నాగపురి రాజలింగం, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కిష్టయ్య, పార్టీ మండలాధ్యక్షుడు రవి, లింగంపల్లి శ్రీనివాస్ పరామర్శించి సానుభూతి వ్యక్తంచేశారు.

మాల మహానాడు వీరులకు నివాళి

చేర్యాల టౌన్: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ మాల మహానాడు నాయకులకు శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటం మల్లేశం, జిల్లా కో-కన్వీనర్ బుట్టి సత్యనారాయణ, కాటం శ్రీధర్, పాకనాటి భాస్కర్, శ్రీరాం వెంకటేష్, బెజుగం కిరణ్, కాటం మురళి, భరత్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

పిల్లలందరికీ టీకాలు వేయాలి

• కమిషనర్ రమణాచారి

సిద్దిపేట మున్సిపాలిటీ: ప్రభుత్వం ఈ నెల 17 నుంచి పిల్లలకు వేసే మజిల్స్, రూబెల్లా టీకాలను వేసేలా చర్యలు తీసుకోవాలని మెప్మా ఆర్పీలకు మునిసిపల్ కమిషనర్ రమణాచారి సూచించారు. శుక్రవారం మునిసిపల్ కార్యాలయంలో మెప్మా ఆర్పీలకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరికి టీకాలు తప్పనిసరిగా వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలమణి, సంతోషి, వైదేహి పాల్గొన్నారు.

ఎన్జీవోస్ భవన్ నూతన కమిటీ

సిద్దిపేట రూరల్: సిద్దిపేట పబ్లిక్ సర్వెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన్ నూతన అధ్యక్షుడిగా ఐయిత అంజయ్య, ఉపాధ్యక్షులుగా ఆరిగె శ్రీహరి, జాకీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శిగా గ్యాదరి పరమేశ్వర్, సహాయ కార్యదర్శిగా ఆర్. హనుమంతు, టి.మల్లయ్య, కోశాధికారిగా కడవేర్గు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా కల సత్యనారాయణ గోపినాథ్, భాస్కర్, శ్రీధర్, మధుసుదన్‌గౌడ్, యాదిరెడ్డి, సురేందర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు.

సీఐటీయూ నూతన కార్యవర్గం

సిద్దిపేట అర్బన్: గ్రామ పంచాయతీ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ)జిల్లా అధ్యక్షుడిగా వస్త్రాల ప్రమోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా తునికి మహేష్, ఉపాధ్యక్షులుగా మంకయ్య, అనిల్, రాజు, సహాయ కార్యదర్శులుగా మల్లయ్య, లింగంపల్లి రాజు, శంకరయ్య, ప్రభాకర్, కోశాధికారిగా కనకయ్య, సభ్యులుగా దుర్గయ్య, యాదగిరి, నర్సింలు, తిరుపతి, రాములు తదితరులను సీఐటీయూ జిల్లా కార్యదర్శి రేవంత్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు.

ప్రపంచీకరణ ఫలితాలు భావితరాలకే

• తెలంగాణ యూనివర్సిటీ

అర్థశాస్త్ర ఉపన్యాసకుడు రవీందర్‌రెడ్డి

సిద్దిపేట కల్చరల్: ప్రపంచీకరణ తీసుకొచ్చిన సంస్కరణల ఫలితాలను అనుభవించేది భావితరాలేనని తెలంగాణ యూనివర్సిటీ అర్థ శాస్త్ర ఉపన్యాసకుడు కె.రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (అటనమస్) ఆర్థిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థ-ప్రస్తుత పరిణామాలు, సవాళ్లు అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, లెక్చరర్లు డాక్టర్ కె.హుస్సేన్, రామాచారి, రత్నాకరచారి, పీర్ సాహెబ్, నాగుల వేణు, శైలజ, రవీందర్‌రెడ్డి, గోపాల సుదర్శనం, విద్యార్థులు పాల్గొన్నారు.

రెడ్డి జాగృతి కన్వీనర్‌గా మల్లారెడ్డి

సిద్దిపేట కల్చరల్: రెడ్డి జాగృతి సిద్దిపేట జిల్లా కన్వీనర్‌గా జగ్గు మల్లారెడ్డి, అధ్యక్షుడిగా దొంగల బాపురెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా దానం మల్లారెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడిగా చంద రెడ్డి మహేశ్‌రెడ్డిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి శుక్రవారం నియమించారు.



నియామక పత్రాన్నందిస్తున్న మధుసూదన్‌రెడ్డి

రాజకీయ లబ్ధి కోసమే సీఎం సభలు

• కాంగ్రెస్ నాయకులు

నంగునూరు: రాజకీయ లబ్ధికోసమే సీఎం ఆర్భాటంగా సభలు ఏర్పాటు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, నంగునూరు సర్పంచ్ దేవులపల్లి యాదగిరి విమర్శించారు. శుక్రవారం నంగునూరులో ఆయన మాట్లాడారు. సభలు, సమావేశాల పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగంచేస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలపై నిలదీస్తే కాంగ్రెస్‌ని విమర్శించడం సమంజసమం కాదన్నారు. సమావేశంలో యాదగిరి, నాగరాజు, శ్రీను, నవీన్, ప్రశాంత్, హరిప్రసాద్, సిద్ధు రాజు, బాలకిషన్, జంగిటి శ్రీను, మహిపాల్‌రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



నంగునూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

సంస్కృతిని మాతృమూర్తులే కాపాడాలి

• విశ్వహిందూ పరిషత్

రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సరిపెల్లి వరలక్ష్మి

సిద్దిపేట మునిసిపాలిటీ: దేశం సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడటానికి మాతృమూర్తులందరూ ఏకంకావాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సరిపెల్లి వరలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం సిద్దిపేట హౌజింగ్ బోర్డులోని పంచముఖి హనుమాన్ ఆలయంలో నిర్వహించిన సామూహిక వరలక్ష్మి వ్రతానికి హాజరైన ఆమె విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి అల్లం దుర్గాప్రసాద్, సహాయ కార్యదర్శి గ్యాదరి రాజారాం, నాయకులు బచ్చు నాగేందర్, గూడ శ్రీకాంత్‌రెడ్డి, దుర్గావాహిని నాయకులు వనజ, ఇందిర, ఉమారాణి, బత్తుల చంద్రం, ఆర్‌కె.నర్సింలు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సరిపెల్లి వరలక్ష్మి

స్వయం ఉపాధిలో 587 మందికి ఇంటర్వ్యూ

• 'ఊబర్లో' డ్రైవర్లుగా ఉద్యోగావకాశాలు

సిద్దిపేట మునిసిపాలిటీ: డ్రైవర్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రాం పథకం కింద స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న సిద్దిపేట జిల్లాకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు శుక్రవారం సిద్దిపేట బీసీ స్టడీ సర్కిల్‌లో, హైదరాబాద్‌కు చెందిన కార్ కిరాయి కంపెనీ ఉబెర్‌కు చెందిన ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. షెడ్యూల్డ్ తెగల సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల అధికారి మణెమ్మ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరిగాయి. 587 మంది అభ్యర్థులను ఇంటర్వ్యూ చేసినట్లు కంపెనీ ప్రతినిధి ప్రవీణ్ తెలిపారు. ఎంపికైన వారికి ఐదు రోజుల శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పిస్తామని ప్రవీణ్ తెలిపారు.



సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న కంపెనీ ప్రతినిధులు

హరీశ్‌రావు సహకారంతో పశువుల కొట్టాలు

• చిన్నకోడూరు ప్రజాప్రతినిధులు

• లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

చిన్నకోడూరు: ఈజీఎస్ ద్వారా నిర్మించుకున్న పశువుల కొట్టాల లబ్ధిదారులకు శుక్రవారం చిన్నకోడూరులోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ కుంట వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ కాముని ఉమేశ్‌చంద్, ఎంపీటీసీ పిన్నింటి శశికళ చెక్కులను పంపిణీ చేశారు. మంత్రి హరీశ్‌రావు సహకారంతోనే రైతులు పశువుల కొట్టాలు నిర్మించుకున్నారని వారన్నారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, పంచాయితీ కార్యదర్శి రాజవ్వ, రైతులు పాల్గొన్నారు.



చెక్కులను పంపిణీచేస్తున్న కుంట వెంకట్‌రెడ్డి

పద్మశాలి వివాహ పరిచయ వేదిక

సిద్దిపేట మునిసిపాలిటీ: సిద్దిపేట జిల్లా పద్మశాలి వివాహ ఉచిత పరిచయ వేదికను 15న మెదక్ జిల్లా చేగుంటలోని వేంకటేశ్వరాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాబురావు తెలిపారు. వివరాలకు 9440088221 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

కానిస్టేబుళ్లకు అదనపు సీపీ అభినందన

సిద్దిపేట క్రైం: సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ఎస్ఐ శ్రీకాంత్, కానిస్టేబుళ్లు కనకయ్య, చంద్రకాంత్, సంతోష్‌కుమార్‌లు వికారాబాద్‌లో ప్రాక్టికల్ శిక్షణ పొందారు. శిక్షణలో నైపుణ్యం ప్రదర్శించినందుకు వారిని రివార్డు, సర్టిఫికెట్ ఆఫ్ కామెండేషన్‌తో డీజీపీ అభినందించారు. ఈమేరకు వారిని సిద్దిపేట కమిషనరేట్‌లో అడిషనల్ సీపీ బాపురావు అభినందించారు.



కానిస్టేబుళ్లను అభినందిస్తున్న బాబూరావు

విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణి



పాలమాకులలో దుస్తులను పంపిణీచేస్తున్న రవీందర్‌రెడ్డి

నంగునూరు: నంగునూరు మండలం పాలమాకుల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎల్లంకి రవీందర్‌రెడ్డి ఏకరూప దుస్తులను శుక్రవారం పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయనన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక, హైస్కూల్ హెచ్‌ఎంలు పాకాల రాజయ్య, అంజిరెడ్డి, ఎంపీటీసీ శివశంకర్, వేణు చక్రవర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు. మగ్దుంపూర్ పాఠశాల విద్యార్థులకు హెచ్‌ఎం హర్షిద్, నాయకులు పాకాల శంకర్, ఎస్ఎంసీ చైర్మన్ రాజు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాంరెడ్డి దుస్తులను పంపిణీచేశారు.

పుస్తె, మట్టెలు అందించిన 'వాసవి, వనిత'



పుస్తె, మట్టెలను అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులు

సిద్దిపేట టౌన్: వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో పాలమాకుల గ్రామానికి చెందిన శ్రావ్య వివాహానికి క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు రమేశ్, శివకుమార్, రాజేందర్, క్యాసబాలయ్య, గంపకృష్ణమూర్తి, చంద్రకళ, జగదాంబ, మేఘమాల శుక్రవారం పుస్తె, మట్టెలను అందజేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి మంత్రి హరీశ్

• నాక్‌తో 30, 31 తేదీల్లో సమావేశం

సిద్దిపేట టౌన్: సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 15న పూర్వ విద్యార్థులతో సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. కళాశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయిల్లో ఉన్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇదే కళాశాలకు చెందిన విద్యార్థేనని ఆయన గుర్తుచేశారు. కళాశాలకు ఇప్పటికే ఏ గ్రేడ్ ఉందని, దీన్ని ఏప్లస్, ఏప్లస్ ప్లస్, అవుట్ స్టాండింగ్ గుర్తింపు కోసం కృషికి పూర్వ విద్యార్థులు సహకరించాలన్నారు. మంత్రి హరీశ్‌రావు ఈ సమావేశానికి హాజరవుతారన్నారు. కాగా, ఈ నెల 30, 31తేదీల్లో నాక్‌తో పూర్వ విద్యార్థులను కలుపుకొని ఆలుమ్ని సమావేశం నిర్వహిస్తామన్నారు. కళాశాల అభివృద్ధికి తీసుకోవల్సిన అంశాలపై ఆ సమావేశంలో చర్చిస్తామన్నారు. పూర్వ విద్యార్థుల సహకారంతో విద్యార్థులకు అవార్డులు, రివార్డులు ఇస్తున్నట్లు చెప్పారు. ఆయనవెంట పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు జి.పాపయ్య, పూర్వ విద్యార్థి వెంకట్రామిరెడ్డి, లెక్చరర్లు హరినాథశర్మ, అయోధ్యరెడ్డి, మనోహర్, శ్రీనివాస్, శ్రీశైలం తదితరులున్నారు.

హుస్నాబాద్ సినిమా

వెంకటేశ్వర - జయ జానకి నాయక



మల్లెచెట్లు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న చంద్రయ్య తదితరులు

తెలంగాణ ఉద్యమానికి వేదిక 'మల్లెచెట్లు'

నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య

హుస్నాబాద్: పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తా అంటే ఈ ప్రాంత ప్రజలకు తెలియనిది కాదని అలాంటి మల్లెచెట్టు పేరున పుస్తకాన్ని ఆవిష్కరించడం హర్షణీయమని నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వెలువరించిన మల్లెచెట్టు పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించి ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమానికి మల్లెచెట్లు చౌరస్తా వేదికగా నిలిచిందన్నారు. ఈ పుస్తకంలోని కథలు, కవితలు ఈ ప్రాంత విషయాలను వెలుగులోకి తెస్తున్నాయన్నారు. ఇలాంటి పుస్తకాలు మరిన్ని రావాలని, తెలంగాణ వైభవాన్ని సమాజానికి చాటి చెప్పాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం పారిశ్రామిక వేత్త వెంకట్రాజంగౌడ్ అందజేసిన దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్య మంగ, కౌన్సిలర్ గాదెపాక రవీందర్, హెచ్ఎం మనీల, స్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షుడు పందిల్ల శంకర్, ఎంఈవో అర్జున్, తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షుడు వడ్డెపల్లి మల్లేశం, బీజేపీ నాయకులు కొత్తపల్లి అశోక్, కక్కెర్ల రవీందర్, డాక్టర్ ఎల్ ధర్మ, రమేశాచారి, పూదరి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతులు



పాఠశాల సిబ్బందికి నగదు అందజేస్తున్న రాజిరెడ్డి

కోహెడ: మండలంలోని చెంచల్‌చెర్వుపల్లి హైస్కూల్ విద్యార్థులకు ఆగస్టు 15వ తేదీని పురస్కరించుకొని ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలను ప్రోత్సహించేందుకు టీఆర్ఎస్ జిల్లా నాయకుడు భీంరెడ్డి రాజిరెడ్డి ఒక్కొక్కరికి రూ. 2 వేల నగదు బహుమతులు అందజేశారు ఈ మొత్తాన్ని పాఠశాల సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం శంకర్ నాయక్, ఎంపీటీసీ బాల్‌రాజ్, నాయకులు రాజయ్య, మహేందర్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి

హుస్నాబాద్: స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాలలో జానీ అనే విద్యార్థిని కొట్టిన హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల జనార్దన్, నాయకులు రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై శుక్రవారం పాఠశాలలో తాము విచారణ జరిపామన్నారు. బస్‌పాస్ కోసం విద్యార్థి వెళితే సంతకం పెట్టకుండా చివాట్లు పెట్టారని ఆరోపించారు. కాగా జానీ అనే విద్యార్థి వారం రోజులుగా పాఠశాలకు రావడం లేదని, ఎందుకు పాఠశాలకు రావడం లేదని మందలించానే తప్పా ఏ విద్యార్థిని తాను కొట్టలేదని హెచ్ఎం ఈ సందర్భంగా వివరణ ఇచ్చారు.

ఆరోగ్యకర సమాజానికి కృషి చేద్దాం

యునిసెఫ్ రాష్ట్ర ప్రతినిధి శరత్‌బాబు

మద్దూరు: బహిరంగ మలమూత్ర విసర్జనకు స్వస్తి పలకడంతోపాటు, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకొని ఆరోగ్యకర సమాజానికి కృషి చేద్దామని యునిసెఫ్ రాష్ట్ర ప్రతినిధి శరత్‌బాబు పిలుపునిచ్చారు. స్వచ్ఛభారత్ మిషన్ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని సలాఖ్‌పూర్ పాఠశాలలో సర్పంచ్ రజిత అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. పారిశుధ్య మెరుగు కోసం ప్రభుత్వం ఏటా కోట్లాది రూపాయలు కేటాయిస్తోందన్నారు. ఇందులో భాగంగా ఒక్కో మరుగుదొడ్డి నిర్మాణానికి రూ. 12వేలు మంజూరు చేస్తోందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బహిరంగ మల విసర్జన చేస్తే జరిమానా

గ్రామంలో ఎవరైనా బహిరంగ మల విసర్జన చేస్తే రూ. 500 జరివనాఆ విధిస్తామని సర్పంచ్ రజిత హెచ్చరించారు. గ్రామైఖ్య సంఘాలు, విద్యార్థుల ఆలోచన మేరకు బహిరంగ మల విసర్జన రహిత సమాజం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ భోజనం చేసే ముందు, మలవిసర్జన చేసిన తరువాత చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ చెన్నారెడ్డి, డీపీఎం రాజు, ఎంఈవో నర్సింహారెడ్డి, ఈవోపీఆర్‌డీ శ్రీనివాసవర్మ, హెచ్ఎం చంద్రశేఖర్, ఏపీఎం ప్రకాశం, పంచాయతీ కార్యదర్శి సిద్దయ్య, సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ మల్లేశం, సీసీ ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న శరత్‌బాబు, హుస్నాబాద్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు

బహుమతుల ప్రదానం

కోహెడ: స్వచ్ఛభారత్ మిషన్ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఐకేపీ ఆధ్వర్యంలో స్థానిక మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ఎంపీపీ స్వామి, జడ్పీటీసీ లక్ష్మణ్ బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వేణుమాధవరెడ్డి, ఈవోపీఆర్‌డీ మల్లికార్జున్, సర్పంచ్ జగన్‌రెడ్డి, జడ్పీటీసీ నాగరాజు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థుల ర్యాలీ

హుస్నాబాద్: స్వచ్ఛ భారత్ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం హుస్నాబాద్‌లో మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థినులు ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జీవరత్నం, ప్రిన్సిపాల్ దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్

బెజ్జంకి: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కొద్ది రోజులుగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్(మాదిగ యువసేన) నిరసన దీక్షలుచేస్తున్నారు. శుక్రవారం ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలను బంద్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారం చేపట్టిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ చేపడతామని హామీ ఇచ్చిన బీజేపీ ఇప్పటి వరకు ఆదిశగా చర్యలు చేపట్టలేతని ఆరోపించారు. బిల్లును ప్రవేశపెట్టక పోతే వచ్చే ఎన్నికల్లో పతనం తప్పదని హెచ్చరించారు. వర్గీకరణతోనే మాదిగలకు, మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలుపుకోవాలని ఎంఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాదిగ యువసేన మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శంకర్, నాయకులు గంగారాం, పర్శరాములు, ఆంజనేయులు, నారాయణ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



విద్యాసంస్థలను బంద్ చేయిస్తున్న ఎంఎస్ఎఫ్ నాయకులు

సర్వాయి పాపన్న జయంతిని జయప్రదం చేయాలి

కోహెడ: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలకు జయప్రదం చేయాలని గౌడ యువజన సంఘం మండల అధ్యక్షుడు బొమ్మగాని శివకుమార్ గౌడ్ కోరారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆగస్టు 13వ తేదీ కోహెడలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో కల్లుగీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమన కోరారు.

పీఆర్టీయూ మండల కమిటీ ఎన్నిక

హుస్నాబాద్: పీఆర్‌టీయూ హుస్నాబాద్ మండల అధ్యక్షుడిగా మోహన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా అన్నపూర్ణ, ప్రధాన కార్యదర్శిగా నాగేశ్వర్ రావు, కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా బాధ్యులుగా రత్నాకర్, కేతిరి జీవన్‌రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రవీందర్‌ను ఉన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి నరహరి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

అక్కన్నపేట అధ్యక్షుడిగా కిషన్

అక్కన్నపేట: పీఆర్టీయూ అక్కన్నపేట మండల అధ్యక్షుడిగా కిషన్‌నాయక్ ఎన్నికయ్యారు. మండల ప్రధాన కార్యదర్శిగా ఒదెలు, అసోసియేట్ అధ్యక్షుడిగా మురళి, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా రోజ, కార్యదర్శిగా రామకృష్ణ ఎన్నికయ్యారు.

పునరావాసం కింద పాడిగేదెల పంపిణీ



← పాడిగేదెలను పంపిణీ చేస్తున్న అధికారులు

హుస్నాబాద్: గుడంబా తయారీని మానుకున్న పది మందికి పునరావాసం కింద శుక్రవారం హుస్నాబాద్ సంతలో ఎక్సైజ్ శాఖ అధికారులు పాడిగేదెలను కొనుగోలు చేసి పంపిణీ చేశారు. వీటి కొనుగోలుకు ఒక్కొక్కరికి బీసీ కార్పొరేషన్ కింద రూ. 2 లక్షలు మంజూరు చేశారు, రూ. 1.70 లక్షలు పాడిగేదెల కొనుగోలుకు, రూ. 30వేలు దాణాకు ఇచ్చారని హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐ విజయలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ అజయ్, బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

18న ఉచిత సామూహిక సత్యనారాయణ వ్రతం

హుస్నాబాద్: ఈ నెల 18న మండలంలోని పొట్లపల్లిలో కొలువుదీరిన స్వయం భూ రాజేశ్వరస్వామి ఆలయంలో ఉచిత సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం గ్రామంలో వ్రత కరపత్రాలను ఆవిష్కరించారు. వ్రతంలో పాల్గొనే భక్తులు 15వ తేదీలోపు పేర్లు పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు మహేశ్వర్, లక్ష్మణ్, నర్సింహారెడ్డి. శ్రీధర్, శాంత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

కోహెడ: మండలంలోని వింజపల్లి, రాంచంద్రాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే సతీష్ కుమార్ శనివారం పర్యటించనున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్ తెలిపారు. పై గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేయనున్నట్లు వివరించారు.

పోతారం(ఎస్)లో ర్యాలీ

హుస్నాబాద్ రూరల్: మండలంలోని పోతారం(ఎస్)లో స్వచ్ఛభారత్ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గ్రామ కూడలిలో మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని నినాదాలు చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో స్వశక్తి మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో సినిమాలు

సంతోష్	ఫిదా
యాదగిరి	నేనే రాజు నేనే మంత్రి
తూప్రాన్	
వెంకటేశ్వర	జయ జానకి నాయక

మంత్రిని కలిసిన కొండపాక నాయకులు



హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న దేవి రవీందర్ తదితరులు

కొండపాక: ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు దేవి రవీందర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి హరీశ్‌రావును, ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని కలిశారు. లకుడారం అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ముదిరాజ్‌లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

ములుగు: ముదిరాజ్ కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి అభివృద్ధికి తోడ్పడాలని ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి రవి కోరారు. శుక్రవారం మండలంలోని కొత్తూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ముదిరాజ్ కులస్తులు వెనుకబాటు తనంతో ఆర్థికంగా ఎదగలేకపోతున్నారని, ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఆదుకోవాలని కోరారు. అలాగే బీసీ ఏలోకి చేర్చాలన్నారు. సమావేశంలో నాయకులు కృష్ణ, నర్సింలు, నాగేశ్, నరేశ్, రమేశ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

గజ్వేల్ అర్బన్: ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని జీపీఎస్సీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని 8, 9వ వార్డులకు చెందిన గొల్లకుర్మలకు సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ అరుణ భూపాల్‌రెడ్డి, కౌన్సిలర్ వసీంఖాన్, కమిషనర్ శంకర్, పశువైద్యాధికారులు వెంకటేశ్వర్లు, నరేందర్‌రెడ్డి, ఆశారాణి తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలో ఉచిత వైద్య శిబిరం

వర్గల్: మండలంలోని తునికిమక్తా గ్రామ శివారులో గల సీతారాం స్పిన్నింగ్ ప్రవేట్ లిమిటేడ్ పరిశ్రమలో వరల్డ్ విజన్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మండల వైద్యాధికారి మాధవి ప్రారంభించారు. 412 మంది ఉద్యోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డెవిడ్, హెల్త్ కోఆర్డినేటర్ నాగిరెడ్డి పరిశ్రమ జనరల్ మేనేజర్ అనిల్ బాల్‌రాం, వైద్యులు రాము, గౌతమి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

లకుడారంలో 'కలం' చిత్రీకరణ

కొండపాక: ఎస్‌కేఎస్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో మండలంలోని లకుడారం గ్రామ శివారులో శుక్రవారం 'కలం' లఘు చిత్ర సన్నివేశాలను చిత్రీకరించారు. లకుడారం గ్రామానికి చెందిన శివ, అంతాయ గూడెంకు చెందిన శ్రీకాంత్, నాగరాజు, వెంకట్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. తపాస్‌పల్లికి చెందిన కరుణాకర్ డైరెక్టర్‌గా వ్యవహరించారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

కొండపాక: మండలంలోని బొబ్బాయిపల్లిలోని పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఎంపీటీసీ సభ్యురాలు కోల సద్గుణ రవీందర్ దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పత్తి పంట పరిశీలన

గజ్వేల్ అర్బన్: పట్టణ పరిధిలోని గుండన్నపల్లిలో శుక్రవారం పత్తి పంటను వ్యవసాయాధికారులు పరిశీలించారు. పత్తి పంటకు గులాబీ రంగు పురుగు ఆశించడంతో అధికారులు పరిశీలన చేశారు. అనంతరం రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏఈవో గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ జట్టు ఎంపిక

గజ్వేల్ అర్బన్: లయన్స్‌క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ అధ్యక్షుడు మధు ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా సాఫ్ట్‌బాల్ జట్టు ఎంపికను శుక్రవారం ప్రజ్ఞాపూర్‌లోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 19, 20, 21వ తేదీల్లో వరంగల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని మెదక్ జిల్లా సాఫ్ట్‌బాల్ అధ్యక్షుడు నారాయణగుప్తా సెయింట్‌మేరీస్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఇన్నారెడ్డి, ప్రధానోపాధ్యాయులు థామస్‌రెడ్డి తెలిపారు.

ప్రాజెక్టులకు ఎన్‌వోసీ తేవడంలో విఫలం

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్



విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

గజ్వేల్ అర్బన్: రాష్ట్రంలో మూడు సంవత్సరాలుగా ఎన్నో సాగునీటి ప్రాజెక్టులకు ప్రభుత్వం శంకుస్థాపన చేస్తున్నా కేంద్ర జలవనరుల శాఖ నుంచి ఎన్‌వోసీ తెచ్చుకోవడంలో ఘోరంగా విఫలమైందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్, ఉమ్మడి జిల్లా అధికారి ప్రతినిధి రామరాజుపంతు, ఉమ్మడి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్సింలు ఆరోపించారు. శుక్రవారం గజ్వేల్ ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. ప్రాజెక్టులకు సంబంధించి ఇప్పటి వరకు డిజైన్లు రాకపోవడం శోచనీయమన్నారు. 2013 భూసేకరణ చట్టాన్ని పక్కన బెట్టి 123 ప్రకారం భూములు సేకరించి ప్రజలను మోసగిస్తూ రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం సరికాదన్నారు. సమావేశంలో నాయకులు మల్లేశం, శివకుమార్, అజ్గర్, శ్రీకాంత్, లక్ష్మణ్, మల్లేశం పాల్గొన్నారు.

హరితహారంలో ప్రతిఒక్కరూ భాగస్వాములవ్వాలి

గడ ప్రత్యేకాధికారి హనుమంతరావు



మొక్కను నాటుతున్న అధికారులు

గజ్వేల్ అర్బన్: హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములవ్వాలని గడ ప్రత్యేకాధికారి హనుమంతరావు పిలుపునిచ్చారు. శుక్రవారం గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మార్గంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం కార్యక్రమం భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు పాలుపంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేంసాని వెంకటే శ్వరావు, వైస్ ప్రిన్సిపాల్ రాజు, వైస్‌చైర్ పర్సన్ దుంబాల అరుణ భూపాల్‌రెడ్డి, అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రమేశ్, శ్రావణి, రమేశ్‌బాబు, మాలిక్, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన

పూజల్లో పాల్గొన్న వంటేరు ప్రతాప్‌రెడ్డి



పూజలు నిర్వహిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

జగదేవ్‌పూర్: మండల కేంద్రంలోని చిన్మయ శారదా గీతా భవనంలో తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి శుక్రవారం పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకొని రెండు రోజులుగా గీతా పారాయణం నిర్వహిసున్నారు. పూజల అనంతరం వంటేరు ప్రతాప్‌రెడ్డి యజ్ఞానంద స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో యజ్ఞానంద స్వామీజీ, చిన్మయ మిషన్ సభ్యులు కందుల బాల్‌రాజు, హరి ప్రసన్నరెడ్డి, హరినాథ్, మహిళలు పాల్గొన్నారు. అంతకు ముందు సామూహిక కుంకుమార్చన చేశారు.

గొల్లపల్లిలో రెవెన్యూ గ్రామసభ

జగదేవ్‌పూర్: మండలంలోని గొల్లపల్లిలో రెవెన్యూ అధికారులు శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నాగమణి రైతులకు సంబంధించిన భూముల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ మహేందర్, వీఆర్వో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మర్కుక్‌లో స్వచ్ఛభారత్ ర్యాలీ

మర్కుక్: మండల కేంద్రంలో శుక్రవారం ఐకేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్, స్వచ్ఛ తెలంగాణపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీ రమేశ్, మహిళా సంఘాల అధ్యక్షురాలు కృష్ణలీల, వీవోఏలు కవిత, కావ్య, స్వాతి పాల్గొన్నారు.

వరలక్ష్మీమాతకు పూజలు



పసుపు బొట్టు ఇచ్చి పుచ్చుకుంటున్న మహిళలు

మర్కుక్: సౌభాగ్యాల కల్పవల్లి, సకల సంపదలు ఇచ్చే వరప్రదాయిని వరలక్ష్మీ మాతను కీర్తిస్తూ శుక్రవారం మండలంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రావణమాస రెండో శుక్రవారం, సంకష్ట చతుర్థశి సందర్భంగా మహిళలు ఇళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు బొట్లతో ఇస్తినమ్మా వాయినం, పుచ్చుకుంటినమ్మా వాయినం అంటూ సువాసేనీలు ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకున్నారు. కుటుంబ సభ్యులందరూ బాగుండాలంటూ ముత్తైదువులు ఆశీస్సులు స్వీకరిస్తున్నారు. మహిళలు, యువతులు, చిన్నారులు తెలుగు సంస్కృతి, సంప్రదాయ వస్త్రాధారణతో సందడి చేశారు. సామూహిక వ్రత కథా పారాయణాలు, మంగళహారతులతో తమ భక్తిని చాటుకున్నారు. మహిళలతో ఆలయాలు కిటకిటలాడాయి. గ్రామాల్లోని అన్ని ఆలయాల్లో శ్రావణ మాస శోభ కనిపించింది. ఈ నెలాఖరు వరకు పసుపు బొట్ల కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

కలెక్టర్‌ను కలిసిన రైల్వే బాధితులు

గజ్వేల్ అర్బన్: మండలంలోని కొడకండ్ల గ్రామానికి చెందిన రైల్వే బాధితులు జిల్లా శుక్రవారం కలెక్టర్ వెంకట్రాంరెడ్డిని కలిశారు. సర్పంచ్ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కలెక్టర్‌ను కలసిన వారు రైల్వే అలైన్‌మెంట్‌లో మార్పు చేయాలని, లేదా నష్ట పరిహారాన్ని పెంచాలని కోరారు. రైల్వే లైన్ అలైన్‌మెంట్ మార్చడం కుదరదని, నష్టపరిహారం విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

దరఖాస్తుల గడువు పొడిగింపు

గజ్వేల్ అర్బన్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2017-18 సంవత్సరానికి సంబంధించి డిగ్రీ మూడు సంవత్సరాల ప్రవేశానికి గడువు పొడగించినట్లు గజ్వేల్ అధ్యయన కేంద్రం సమన్వయకర్త రమేశ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీలోగా విద్యార్థులు ప్రవేశాలు పొందవచ్చన్నారు. పూర్తి వివరాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో లేదా సెల్ 7382929738, ల్యాండ్ 08454-234557 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

సబ్సిడీ గొర్రె మృతి

వర్గల్: మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన అశోక్‌కు ప్రభుత్వం అందజేసిన సబ్సిడీ గొర్రె శుక్రవారం మృత్యువాత పడింది. ఇటీవల అశోక్‌కు పంపిణీ చేసిన గొర్రెల్లో ఒకటి రెండు రోజుల కిత్రం అనారోగ్యానికి గురై శుక్రవారం మృతి చెందింది. ప్రాంతాలు మారడం, మెత మేయడంలో తేడల వల్ల జీవాలు మృత్యువాత పడుతుంటాయని పశువైద్యాధికారి రమేశ్‌బాబు తెలిపారు. చనిపోయిన గొర్రెకు ఇన్సూరెన్స్ వస్తుందన్నారు.

విద్యార్థి సంఘాలపై దాడి హేయమైన చర్య

గజ్వేల్ అర్బన్: టీజేఏసీ చైర్మన్ కోదండరాం చేపట్టిన అమరుల స్ఫూర్తి యాత్రకు మద్దతుగా నిలిచిన విద్యార్థి సంఘాల నాయకులపై టీఆర్‌ఎస్ నేతలు దాడి చేయడం హేయమైన చర్య అని టీఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి భాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన గజ్వల్‌లో విలేకరులతో మాట్లాడుతూ జేఏసీ చైర్మన్ కోదండరాం ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు అమరుల స్ఫూర్తియాత్ర పేరుతో కామారెడ్డి జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంలో విద్యార్థి సంఘాలు ఆయనకు మద్దతిచ్చాయని, దీన్ని జీర్ణించుకోలేని టీఆర్‌ఎస్ నాయకులు విద్యార్థి సంఘాలపై దాడి చేయడం, ప్రభుత్వం 30యాక్ట్ పేరుతో యాత్రను అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. విద్యార్థి సంఘాల నాయకులపై దాడిచేసిన వారు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీ కేంద్రంలో రక్షాబంధన్ వేడుకలు

జగదేవ్‌పూర్: మండల కేంద్రమైన జగదేవ్‌పూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ఒకరికొకరు రాఖీలు కట్టించారు. అనంతరం రక్షాబంధన్ ప్రాముఖ్యతను చిన్నారులకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కరుణాకర్, అంగన్‌వాడీ కార్యకర్యలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చేనేతకు చేయూత



ఎగ్జిబిషన్‌లో ప్రదర్శనకు ఉంచిన డ్రెస్‌లు

చేనేత కార్మికులు, ఉత్పత్తిదారులపై ఏ ప్రభుత్వం ఇప్పటి వరకు పన్ను వేయలేదు. అయినా ఈ రంగం అంతంత మాత్రంగానే నడుస్తోంది. కొద్ది రోజుల క్రితం వరకు చేసిన పనులకు గిట్టుబాటు లభించక, మార్కెట్‌లో ఈ రంగానికి ఆదరణ లేక చేనేత కళాకారులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇప్పుడిప్పుడే తెలంగాణ ప్రభుత్వం చేనేత అభివృద్ధికి పలు పథకాలను ప్రకటించడంతో ఉత్పత్తిదారుల్లో కొంత మేరకు ఆశలు రేకెత్తించాయి. ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్‌టీ ఈ రంగాన్ని తిరిగి వెనక్కి పంపేలా ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం కేవలం 5 శాతం జీఎస్టీ మాత్రమే చేనేత రంగంపై విధిస్తున్నట్లు పేర్కొంటున్నా వాస్తవానికి ఈ పన్ను 35 శాతం వరకు చెల్లించాల్సిన పరిస్థితులు ఉత్పత్తిదారులకు ఏర్పడుతున్నాయి. ముడిసరుకుపై 5 శాతం, జరీ పై 13 శాతం, డైస్, కెమికల్స్‌పై 12 శాతం, పనితనంపై 5 శాతం జీఎస్టీ కట్టాల్సి వస్తోందని కార్మికులు చెబుతున్నారు. దీంతో పాటు వెయ్యిలోపు చీరలపై 5 శాతం మాత్రమే జీఎస్టీ వసూలు చేస్తున్నా వెయ్యి దాటిన చీరలపై 13 శాతం వసూలు చేస్తున్నారని ఉత్పత్తిదారులు, కళాకారులు పేర్కొంటున్నారు. దీనిపై చాలా మందికి అవగాహన లేకపోవడంతో తెలియడం లేదని వివరిస్తున్నారు. చాలా మంది కళాకారులకు లభించే 5 శాతం ఆదాయం కూడా జీఎస్టీకే చెల్లిస్తే వారికి మిగిలేది ఏమి ఉండదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం, సహకార సంఘాలు, నిపుణులు కేంద్రం దృష్టికి తీసుకువెళ్ళి జీఎస్టీ కౌన్సిల్‌లో చర్చించి చేనేత ఉత్పత్తులకు పూర్తిస్థాయిలో మినహాయింపు ఇవ్వాలని కళాకారులు కోరుతున్నారు. నెక్లెస్‌రోడ్ పీపుల్స్‌ప్లాజాలో జరుగుతున్న చేనేత, టెక్స్‌టైల్స్ ప్రదర్శనలో స్టాళ్ల నిర్వాహకులు, అధికారుల అభిప్రాయాలు ఇలా ఉన్నాయి.



పడిలేస్తున్న చేనేతపై జీఎస్టీ పోటు





చేనేత ప్రదర్శనలో సందర్శకులు





- పరిశ్రమ అభివృద్ధికి ఆటంకంగా మారిందంటున్న కార్మికులు
- కేంద్రం చేనేతకు మినహాయింపు ఇవ్వాలని వినతి

ఈ రంగాన్ని వ్యాపారంగా చూడకండి...

చేనేత రంగాన్ని ప్రభుత్వాలు వ్యాపారంగా చూడకూడదు. దీనిని ఓ కళలా భావించి ఆదరించి ప్రోత్సహించాలి. ఇప్పటి వరకు మేము ఎలాంటి పన్నులూ చెల్లించలేదు. చేనేత కార్మికులు పన్ను చెల్లిస్తే వారికి మిగిలేది ఏమీ ఉండదు. ఈ రంగాన్ని ప్రోత్సహించాలనే ఆలోచన ఉంటే వెంటనే జీఎస్టీ పన్ను నుంచి దీనికి మినహాయిస్తున్నట్లు ప్రకటించాలి. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాల్సిన అవసరం ఉంది.



- శ్రీనివాస్, సుప్రజా ఫ్యాబ్రిక్స్, యాదాద్రి (స్టాల్ హోల్డర్)

5 శాతం కాదు.. 35 శాతం పన్ను అమలవుతోంది..

కేంద్ర ప్రభుత్వం చేనేత ఉత్పత్తులపై కేవలం 5 శాతం మాత్రమే జీఎస్టీ విధిస్తున్నట్లు పేర్కొంటున్నా పరోక్షంగా 35 శాతం పన్ను వసూలు చేస్తోంది. దారంపై 5 శాతం, డైస్, రసాయనాలపై 12 శాతం, జరీపై 13 శాతం, పని మీద 5 శాతం జీఎస్టీని చెల్లించాల్సి వస్తోంది. ఇంతటి భారాన్ని మోసే శక్తి చేనేత ఉత్పత్తిదారులకు లేదు. ఈ రంగంలో చాలా మంది నిరక్షరాస్యులే ఉన్నారు. వారందరికీ జీఎస్టీ ఖాతాలను తెరిచి ప్రభుత్వానికి చూపే స్థాయి లేదు. వెంటనే ఈ పన్నును చేనేత రంగంపై ఎత్తివేయాలి.



- మునగాల పూర్ణప్రసాద్, జనతా వీవర్స్, మంగళగిరి, స్టాల్ హోల్డర్

ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న రంగాన్ని ఆదరించండి...

మొన్నటి వరకు ఆత్మహత్యల వరకూ వెళ్లిన చేనేత రంగ కార్మికులు ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్నారు. కులవృత్తిని వదులుకొని ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డ ఎంతో మంది తిరిగి ఈ రంగంలోకి రావాలనుకుంటున్న తరుణంలో జీఎస్టీ పెద్దశాపంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయమై ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోకపోతే చేనేత రంగం తిరిగి సంక్షోభంలోకి పోతోంది.



- మమత, చందన ఇక్కత్, సరూర్‌నగర్ (స్టాల్ హోల్డర్)

పన్ను విషయమై మంత్రి కేటీఆర్ కేంద్రానికి నివేదించారు..

చేనేత ఉత్పత్తిదారులపై జీఎస్టీ భారం మోపవద్దని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి కేటీఆర్ కేంద్రమంత్రిని కలిసి విన్నవించారు. దీనిపై జీఎస్టీ కౌన్సిల్‌లో చర్చ జరగనుంది. ఈ రంగంలో ఉత్పత్తిదారులకు అన్నీ పోనూ మిగిలేదే 5 శాతం ఆదాయం ఉంటుంది. దానిని జీఎస్టీగా చెల్లిస్తే వారు తీవ్రంగా నష్టపోతారు. ధర్మవరం, పోచంపల్లి, గద్వాల, ఉప్పాడ, సిద్ధిపేట, గొల్లభామ, వెంకటగిరి, తదితర కంపెనీలకు నష్టాలు వస్తాయి. ఆ భారాన్ని వారు వినియోగదారులపై వేస్తే ఈ ఉత్పత్తుల ధరలు మరింత పెరుగుతాయి. ఈ విషయమై ఉత్పత్తిదారులకు ప్రభుత్వం తప్పకుండా న్యాయం చేస్తుందనే నమ్మకం ఉంది.



- కె.విద్యాసాగర్, డెవలప్‌మెంట్ ఆఫీసర్, చేనేత, టెక్స్‌టైల్స్ శాఖ



నీటితో కళకళలాడుతున్న నల్లవాగు ప్రాజెక్టు



మట్టితో నిర్మించిన నల్లవాగు ప్రాజెక్టు ఎర్త్‌డ్యాం



నీటితో పరవళ్లు తొక్కుతున్న కుడి కాలువ

నల్లవాగు ప్రాజెక్టు..
జీవనగంగ

- నల్లవాగు ప్రాజెక్టుకు నేటితో యాభై ఏళ్లు
- చెక్కు చెదరని మట్టి నిర్మాణం
- 14 గ్రామాలకు వరదాయిని
- 1967లో ప్రాజెక్టును ప్రారంభించిన అప్పటి సీఎం కాసుబ్రహ్మానందరెడ్డి
- పాలమూరు వాసుల చెమట శక్తితో నిర్మించిన డ్యాం

కల్హేర్ : పద్నాలుగు గ్రామాల రైతుల ఆశాదీపమైన నల్లవాగు ప్రాజెక్టుకు నేటితో 50 సంవత్సరాలు. వృథాగా నల్లవాగు ద్వారా లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తున్న స్థలంలో అడ్డుకట్ట పడిన రోజు. ఉమ్మడి కల్హేర్ మండలంలోని సుల్తానాబాద్ (నల్లవాగు) గ్రామాల వద్ద నల్లవాగు వాగుపై నిర్మించిన నల్లవాగు ప్రాజెక్టును 1967 ఆగస్టు 12న అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. 1964లో ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. 1967లో పనులు పూర్తయ్యాయి. 1969 సంవత్సరం వరకు పూర్తి స్థాయి ఆయకట్టుకు సాగునీరు సరఫరా అయింది. కుడి, ఎడమ, అత్యవసర కాలువల కింద మొత్తం 5118 ఎకరాల ఆయకట్టు ఉంది. అప్పటి వరకు సాగునీటి అవకాశాలు లేక కేవలం వర్షాధార పంటలకే పరిమితమైన 14 గ్రామాల రైతుల భూములు పంటలతో కళకళలాడాయి. కర్నాటకలోని గుడుపల్లి గుట్టల్లో ప్రారంభమైన నల్లవాగు కంగ్టి, కల్హేర్ మండలాల మీదుగా కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టు దిగువన మంజీరా నదిలో కలుస్తుంది. లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా పోతుండడంతో అప్పటి పాలకులు నల్లవాగు వాగుపై సుల్తానాబాద్ గ్రామం వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభానికి అప్పటి ఖేడ్ ఎమ్మెల్యే అప్పారావుషెట్కార్ కృషి చేయగా అనంతరం కాలువల నిర్మాణం, ఆయకట్టు నిర్ధారణ పనులకు మరో ఎమ్మెల్యే ఎం.వెంకట్‌రెడ్డి కృషి చేశారు.

కాంట్రాక్టర్, కూలీలు పాలమూరు వాసులే

ఈ ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో 70 శాతానికి పైగా కూలీలు పాలమూరు (మహబూబ్‌నగర్) జిల్లా వాసులే కావడం విశేషం. ఆ రోజుల్లో వందలాది మంది కూలీలు ఇక్కడే నివాసం ఏర్పరుచుకుని నిర్మాణ పనుల్లో పాలు పంచుకున్నారు. పాలమూరు జిల్లాకే చెందిన హన్మంత్‌రెడ్డి అనే వ్యక్తి కాంట్రాక్టర్‌గా పనులు చేపట్టారు. ఈ పనులను తిరుపతిరెడ్డి మోతిమెన్ (అంటే అప్పుడు నీటి పారుదల శాఖలో ఈఈ స్థాయి అధికారి) గా వ్యవహరించగా, డీఈగా రాంక్రిష్ణారెడ్డి (మద్దతుదారు) పనులను పర్యవేక్షించారు. వీరి కింద ఏఈలు, వర్క్ ఇన్స్ స్పెక్టర్‌లు చాలా మంది వరకు పనులు చేపట్టారు.

నేటికీ చెక్కు చెదరని ఎర్త్ డ్యాం

కేవలం మట్టి (మొరం) తో నిర్మించిన ఎర్త్‌డ్యాం ఇది. 0.6 టీఎంసీ నీటి నిలువ కలిగి ఉండే ఈ ప్రాజెక్టును దశల వారీగా నిర్మించారు. స్లాబులుగా ఎర్ర మట్టి, నల్లమట్టి వేసుకుంటూ నిర్మాణం చేపట్టారు. ఇంతటి నీటి నిల్వ సామర్థ్యంతో మట్టి కట్ట కలిగి ఉన్న నల్లవాగు ప్రాజెక్టు లాంటివి చాలా అరుదుగా ఉంటాయి. ప్రాజెక్టు కట్ట పొడవు 1.60 కిలో మీటర్లు (65 చైనెజీల) ఉండగా ఈ కట్టకు అవసరమైన మట్టిని సమీపంలోని గట్టు నుంచి తవ్వి తీశారు. నల్ల మట్టిని కలుపుతూ ప్రాజెక్టు కట్టను నిర్మించడంతో ఎంత పెద్ద వరద తాకిడినైనా తట్టుకోగలుగుతుంది. 1984 సంవత్సరంలో కట్టపై నుంచి మోస్తరుగా నీరు పొంగినా ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోలేదు.

ప్రాజెక్టు గణాంకాలు

ప్రాజెక్టు నీటి మట్టం సముద్ర మట్టానికి 1493 అడుగులు కాగా గరిష్ట నీటి మట్టం 1497.50 అడుగులు. కనిష్ట నీటి మట్టం (డెడ్ స్టోరేజ్) 1478 అడుగులు. అత్యవసర సిల్ట్ స్టోరేజ్ 1475 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు క్యాచ్‌మెంట్ ఏరియా 111 స్క్వేర్ మైళ్లు ప్రాజెక్టు అడుగు భాగం నుంచి ఎత్తు 60 ఫీట్లు కలిగి ఉంది. ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యం 652.94 ఎంసీఎఫ్‌టీలు (0.6 టీఎంసీ) కాగా కట్ట పొడవు 1.60 కిలో మీటర్లుగా ఉంది. ప్రాజెక్టు అలుగు పొడవు 1500 మీటర్లు. ప్రాజెక్టు కుడి కాలువ పొడవు 22.50 కిలో మీటర్లు కాగా దీని ద్వారా 114.50 క్యూసెక్కుల నీటి విడుదల సాగుతోంది. 4109 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తుంది. ఎడమ కాలువ 11.125 కిలో మీటర్ల పొడవునా ప్రవహిస్తూ 0.905 క్యూసెక్కుల నీటితో 230 ఎకరాల తరి, 719 ఎకరాల ఆరుతడి పంటలకు సాగునీరందిస్తుంది. అత్యవసర కాలువ ద్వారా 60 ఎకరాలకు నీరందుతుంది.

ఆయకట్టు గ్రామాలు

నల్లవాగు ప్రాజెక్టు కుడి కాలువ కింద సుల్తానాబాద్, గోసాయిపల్లి, పోచాపూర్, బీబీపేట, ఫత్తేపూర్, మార్డి, ఖానాపూర్(కె), క్రిష్ణాపూర్, ఇందిరానగర్, కల్హేర్‌గ్రామాలకు చెందిన 4109 ఎకరాలు ఆయకట్టు ఉంది. ఎడమ కాలువ కింద బొక్కస్‌గామ్, అంతర్గాం, కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని మార్‌దండె, తిమ్మానగర్ గ్రామాల ఆయకట్టు ఉంది. అలాగే బొక్కస్‌గామ్, అంతర్గాం గ్రామాలకు చెందిన 230 ఎకరాలకు తరి పంటకు నీరివ్వాల్సి ఉంది. అలాగే కామారెడ్డి జిల్లా మార్‌దండా, తిమ్మానగర్ గ్రామాల్లోని 718 ఎకరాల ఆయకట్టుకు ఇరిగేషన్ డెవలప్‌మెంట్ బోర్డు ఆదేశాల మేరకు సాగునీరు విడుదల చేస్తారు. ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో మొత్తం 4844 మంది రైతులు ఉన్నారు.

మధ్యలో చేరిన 718 ఎకరాల ఆయకట్టు

కామారెడ్డి జిల్లాలోని మార్‌దండ, తిమ్మానగర్ గ్రామాలకు చెందిన 718 ఎకరాల ఆయకట్టును ఐడీక్రాప్స్ కింద 1984 సంవత్సరంలో చేర్చినట్లు నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు. పాత నిజామబాద్ జిల్లాలోని ఈ రెండు గ్రామాల ఆయకట్టుకు 20 సంవత్సరాల పాటు మాత్రమే వేసవిలో పంటలకు సాగునీరు అందించాలనే నిబంధన మేరకు నల్లవాగు ప్రాజెక్టు ఎడమ కాలువ కింద చేర్చుతూ పోచారం ప్రాజెక్టు అతిథి గృహంలో పెద్దల సమక్షంలో ఒప్పందమైనా నేటికి సాగునీటి సరఫరా ఆ రెండు గ్రామాలకు కొనసాగుతూనే ఉంది.

నాలుగు గ్రామాలకు 20 సంవత్సరాలే ఆనందం

నల్లవాగు ప్రాజెక్టు ఆయకట్టు కింద 14 గ్రామాలు ఉన్నప్పటికీ ఇందులో కుడికాలువ కింద క్రిష్ణాపూర్, ఇందిరానగర్, మార్డి, కల్హేర్ గ్రామాల రైతులకు గతంలో 20 ఏళ్ల పాటు మాత్రమే ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు సరఫరా సాగింది. తర్వాత సాగునీరు అందలేదు. దీనికి కాలువ దుస్థితి, ప్రాజెక్టులో పేరుకు పోయిన పూడిక, నీటి పర్యవేక్షణ లోపమే కారణం. 2005లో ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలను రూ.14 కోట్లతో ఆధునికీకరించినా చివరి ఆయకట్టు భూములకు సాగునీరు సరఫరా చేసే సౌకర్యాన్ని నీటి పారుదల శాఖ విస్మరించింది.

ప్రాజెక్టు పనుల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది



నల్లవాగు ప్రాజెక్టు పనుల్లో నేను పని చేయడం ఆనందంగా ఉంది. ప్రాజెక్ట్ నేటితో 50 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషకరం. అప్పట్లో ఒక్క రోజు కూలి రూ.10 ప్రకారం మేస్త్రీ పని చేశాను. నా కింద పని చేసే కూలీలకు అప్పట్లో 2 లేదా 3 పైసలు చెల్లించే వారు.

- ఉప్పరి లక్ష్మయ్య సాగర్, మంగల్‌పేట్

హోటల్‌తో ఉపాధి పొందాను



నల్లవాగు ప్రాజెక్టు నిర్మాణ సమయంలో నేను సుల్తానాబాద్‌లో హోటల్ నిర్వహించి కూలీలకు టీ, ఇతర ఫలహారాలు అందించి ఉపాధి పొందాను. అప్పుడు నాకు 16 సంవత్సరాలు. మా తల్లిదండ్రులతో పాటు మరో తొమ్మిది మంది పని వారు హోటల్‌లో పని చేసేవారు. కూలీలతో పాటు ఉన్నతాధికారులు హోటల్‌లో టీ తాగి మెచ్చుకునే వారు.

- మల్లయ్య స్వామి, సుల్తానాబాద్

నల్లవాగు ద్వారా ఆనందంగా ఉన్నాం



నల్లవాగు ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసుకున్న అనంతరం నుంచి మేము భూములకు కుడి, అత్యవసర కాలువల ద్వారా సాగునీరును ఉపయోగిస్తూ వరి పండించుకుంటున్నాం. మా పాలిట ప్రాజెక్టు వరదాయినిగా మారింది. రైతులమంతా ఎంతో ఆనందంగా ఉన్నాం.

- బొగుడాల సత్యం, రైతు సుల్తానాబాద్

చివరి ఆయకట్టుకు నీరందించాలి



నీటి పారుదల శాఖ అధికారులు ప్రాజెక్టు కాలువలు, డిస్ట్రిబ్యూటరీలు ఆధుని కీకరించి చివరి ఆయకట్టుకు నీరు అందించాలి. పేరుకే నల్లవాగు ప్రాజెక్టు ఆయకట్టు భూములుగా చలామణి అవుతున్నా బోరు బావులు తవ్వి వ్యవసాయం చేస్తున్నాం. లక్షల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు అలుగుపై పొంగి ప్రవహిస్తున్నా ఆయకట్టు చివరి భూములకు మాత్రం చుక్కనీరు రావడం లేదు.

- బొగ్గుల సంగయ్య, రైతు, మారి

ఆయకట్టు రైతులకు శుభాకాంక్షలు

నల్లవాగు ప్రాజెక్టు నిర్మించి నేటికి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆయకట్టు రైతులకు శుభాకాంక్షలు. నేను ప్రాజెక్ట్‌కు గతంలో ఏఈగా పని చేశాను. తర్వాత పదోన్నతులు పొందాను. కుడి, ఎడమ అత్యవసర కాలువల ద్వారా నల్లవాగు ప్రాజెక్టు నీటితో వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రాజెక్టు ఎంతోగాను ఉపయోగపడుతుంది. అయితే చివరి ఆయకట్టుకు సక్రమంగా నీరందడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. వారి అవస్థలు త్వరలోనే ఈ ప్రభుత్వహయాంలోనే తొలిగి పోతాయని ఆశిస్తున్నా.

- రాములు, ఈఈ, నీటి పారుదల శాఖ సంగారెడ్డి జిల్లా


1976 మే 25 ఏ వారం అవుతుంది?

మెంటల్ ఎబిలిటి

1. 200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ
2. 6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకీ, మూడో అంకెను నాలుగో స్థానంలోకి, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4
3. కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4
4. 80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26
5. ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరోస్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18
6. వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24
సి) చెప్పలేం డి) ఏదీకాదు
7. పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణి కుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని.
సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు
8. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవు
9. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి

8	5	961
7	8	522
9	3	?

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462
10. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి





Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

ఎ) 65 బి) 92 సి) 48 డి) 64
11. ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9
12. 1976 మే 25 ఏ వారం అవుతుంది?
ఎ) గురువారం బి) మంగళవారం
సి) బుధవారం డి) సోమవారం
13. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు
14. ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని.
సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు
15. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Mobile 2. Master 3. Manner
4. Market 5. Minister
ఎ) Master బి) Minister
సి) Market డి) Mobile
16. అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12 వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?
ఎ) P బి) R సి) Q డి) J
17. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల అయిదో కుడి అక్షరం?
ఎ) Z బి) Y సి) X డి) W
18. సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యధాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?
ఎ) U బి) R సి) T డి) S
19. 1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?
ఎ) శుక్రవారం బి) శనివారం
సి) గురువారం డి) బుధవారం
20. ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) ఆదివారం బి) శనివారం
సి) సోమవారం డి) బుధవారం
21. 2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు
22. ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?
ఎ) బుధవారం బి) మంగళవారం
సి) గురువారం డి) ఏదీకాదు
23. గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిముషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°
24. విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర
సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం
25. గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

26 - 30

A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?

26. T కి B ఏమవుతారు?
ఎ) కోడలు బి) అత్తగారు
సి) మామగారు డి) ఏదీకాదు
27. M కి K ఏమవుతారు?
ఎ) మేనల్లుడు బి) మేనత్త
సి) మేనమామ డి) మేనకోడలు
28. Z కి A ఏమవుతారు?
ఎ) అత్తగారు బి) కోడలు
సి) అల్లుడు డి) మామగారు
29. X కి N ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) మేనమామ
సి) మేనల్లుడు డి) మేనత్త
30. B కి F ఏమవుతారు?
ఎ) అల్లుడు బి) కోడలు
సి) మేనల్లుడు డి) మేనకోడలు

31 - 35

1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివరి రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు
32. H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు
33. బుధవారం రోజున ఉన్న పరీక్ష?
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు
34. C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు
35. మొదటి రోజు జరిగే పరీక్షలు?
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B
36. వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం
సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

37 - 38

కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి

37. 1. Walls 2. Windows 3. Foundation
4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5
సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6
38. 1. Rain 2. Rainbow 3. Child
4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5
సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

సమాధానాలు

1) డి	7) ఎ	13) ఎ	19) సి	26) ఎ	33) బి
2) ఎ	8) సి	14) బి	20) ఎ	27) బి	34) సి
3) సి	9) బి	15) ఎ	21) బి	28) డి	35) ఎ
4) ఎ	10) ఎ	16) సి	22) ఎ	29) సి	36) బి
5) బి	11) సి	17) బి	23) సి	30) ఎ	37) బి
6) సి	12) బి	18) డి	24) ఎ	31) బి	38) ఎ
			25) డి	32) సి	

ఉద్యోగాలు

టిఎస్‌సిఎబి

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టిఎస్‌సిఎబి)- ఆర్‌బిఐ/ నాబార్డ్ సహకారంతో కింది అయిదు డిసిసిబి బ్యాంకుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
డిసిసిబి బ్యాంకులు: హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
వయసు: 55 ఏళ్లు మించరాదు
అర్హత: పీజీ/ సీఏ/ డిగ్రీ + సిఏఐఐబి/ డిబిఎఫ్/ డిప్లొమా(కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్)/ పీజీడిసిఆర్ఎస్ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకింగ్ రంగంలో కనీసం ఎనిమిదేళ్లు మిడిల్/ సీనియర్ మేనేజ్‌మెంట్ కేడర్‌లో పనిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తుఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు డౌన్‌లోడింగ్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Managing Director, TSCAB, Head Office, Troop Bazar, Hyderabad- 500001
వెబ్‌సైట్: www.tscab.org

స్కాలర్‌షిప్


టైమ్-క్యాట్ మాక్ టెస్ట్

మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్ట్‌లకు శిక్షణ ఇచ్చే ప్రముఖ సంస్థ 'టైమ్' క్యాట్ ఔత్సాహికుల కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 13న ఆల్ ఇండియా ఫ్రీ మాక్ టెస్ట్‌ను నిర్వహించనుంది. ఇన్విజిలేటెడ్, నాన్ ఇన్విజిలేటెడ్ పద్ధతుల్లో ఈ మాక్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపిన వారికి 2017/18 క్యాట్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్, టెస్ట్ సిరీస్‌లపై ఫీజులో రాయితీ ఇస్తారు. అయితే ఈ అవకాశం ఇన్విజిలేటెడ్ మోడ్‌ను ఎంపిక చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. రియల్ టైమ్ ఎగ్జామ్ ఎక్స్‌పీరియెన్స్ కల్పించేలా ఈ మాక్ టెస్ట్‌ను రూపొందించినట్లు టైమ్ క్యాట్ కోర్స్ డైరెక్టర్ రామనాథ్ కనకదండి తెలిపారు.
రిజిస్ట్రేషన్ లింక్:
http://www.time4education.com/local/articlecms/page.php?id=1030
వెబ్‌సైట్: www.time4education.com

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?

మానవ శరీరం

1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్ధం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్ధం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్ధం బి) హైపోథాలమస్
సి) అనుమస్తిష్కం డి) మస్తిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్తిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి




ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్తిష్కం
బి) అనుమస్తిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్ధం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రదనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

		17) ఎ	27) ఎ	37) సి	47) డి
		18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
1) సి	9) బి	19) సి	29) బి	39) బి	49) ఎ
2) బి	10) సి	20) బి	30) ఎ	40) సి	50)డి
3) ఎ	11) సి	21) ఎ	31) ఎ	41) బి	51) సి
4) డి	12) ఎ	22) ఎ	32) సి	42) సి	52) సి
5) బి	13) సి	23) ఎ	33) డి	43) బి	53) సి
6) ఎ	14) బి	24) సి	34) బి	44) సి	54) బి
7) డి	15) డి	25) ఎ	35) సి	45) ఎ	55) బి
8) సి	16) డి	26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- **సబ్ ఇన్‌స్పెక్టర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్**ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటొమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification



ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లానే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతువులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.



ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పది హేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్కు'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్‌లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యతంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.



రక్షించుకుందాం!

- అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.
- గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.
- అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.
- ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.



ఎన్నెన్నో ఏనుగులు

ఆసియా ఏనుగులు:

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉపజాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.
- **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.
- **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారత దేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.
- **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

ఆఫ్రికా ఏనుగులు :

- ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.
- ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.

టంగ్ ట్విస్టర్స్

1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.


నవ్వుల్ నవ్వుల్

తండ్రి : ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?
గౌరి : ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.
తండ్రి : !!!!!!!!!!!!

సుత్తివేలు : అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?
మిస్టర్ మేధావి : మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!
సుత్తివేలు : !!!!!!!!!!!!!!



చుక్కలు కలపండి



సూక్తి

మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.

చెప్పగలరా?


పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

ఔనా!

- గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలోమీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.
- ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.



దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి

```
R B Z B V S W W H K F C T Q C
R S G U O C A W F M O E S F L
Y H M T N K T V X R O B I N K
W O Y T O Q G R E E N Y Q W Z
O W Z E C T T O X T L A Z P A
T E Y R L I K R O E V H M W Y
G R Z F E P D J Z A T V O Y K
A S D L A Q A Y S P P B A G T
R I M Y N G N W E Y N L J V B
D K W K I S D T S I Q Y D L L
E P A Z N M E M A Y F A I W O
N G N V G V L R S B I E S H S
U L I O Y K I K J B I Y T Y S
Z Y N R F L O W E R S C K E O
Y Q K P I C N I C W O B N U M
```

జంతర్‌మంతర్

1. కచిలు ▶ ....
2. రుపుమ ▶ ....
3. పిపులు ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్


1. STEA ▶ ....
2. RHUS ▶ ....
3. SLEA ▶ ....

జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. చిలుక 2. మరుపు 3. పిలుపు జంబ్లింగ్ వర్డ్స్ : 1. EAST/SEAT 2. RUSH 3. SALE/ SEAL

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 4వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.15,6.15

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.15,2.00,4.45,8.00,10.45
PVR ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,7.25
PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.05,4.15
PVR ఎ/సి - పంజాగుట్ట 10.30,1.15,7.35
PVR - కూకట్‌పల్లి 10.00,4.10,7.15,10.20
BIG Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్ 1.20,4.30
BIG Cinemas SHAMEERPET బిగ్‌సినిమాస్ - శామీర్‌పేట్ 10.30PM
Cinépolis KUKATPALLY మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.00,8.00
Cinépolis CCPL - MALKAJGIRI సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 4.30,11.00

Cinépolis ATTAPUR మంత్రామాల్ - అత్తాపూర్ 6.50PM
TIVOLI SECUNDERABAD టివోలి ఎ/సి -11.00,4.50,7.50
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.40,7.40
MIRAJ CINEMAS మీరాజ్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 1.40,4.10
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,9.15
INOX GVK One Mall జివికె - బంజారాహిల్స్ 2.00,7.30
INOX M.P Mall KACHIGUDA ఎంపి మాల్ - కాచిగూడ 1.00,7.00
ASIAN GPR MULTIPLEX KUKATPALLY జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30,10.30

ASIAN CINEMAS ATTAPUR - అత్తాపూర్ 10.50,4.40,10.25
ASIAN RADHIKA MOVIEPLEX KAPRA రాధికా ఎ/సి - కాప్రా 1.45,7.40
ASIAN SHIVA GANGA ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
BVK MULTIPLEX L.B.NAGAR బివికె ఎ/సి - ఎల్‌బినగర్ 1.45,7.45
Cinetown MIYAPUR ఎ/సి - మియాపూర్ 2.45,9.30
ASIAN CINEMAS ఎ/సి - హన్మకొండ - 1.45,4.30
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40,10.30
S2 CINEMAS WARANGAL ఎస్2 సినిమాస్ - 12.30,4.15,7.15

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
నర్తకి మూవీమ్యాక్స్ 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
11.30,2.30,6.30,9.30

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
SVC దేవి 70 ఎ/సి - జనగాం
SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మీ - మహబూబాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్

ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం

బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్లా
సంగీత ఎ/సి - పెద్దపల్లి

లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
మురళి డీలక్స్ - జమ్మికుంట

నిజామాబాద్

విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్

శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ

శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

- తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి



జగదేవ్‌పూర్‌లో విలేకరులతో మాట్లాడుతున్న 'వంటేరు'

జగదేవ్‌పూర్: రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రమైన జగదేవ్‌పూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకనే ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని ఆరోపణలు చేస్తున్నారని, రూ.26వేల కోట్లతో ప్రాజెక్టులన్నీ పూర్తి కావాల్సి ఉండగా దానిని లక్షా 80వేల కోట్లకు పెంచారని విమర్శించారు. ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూసేకరణ చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, రైతులను మెప్పించి భూసేకరణ చేయాలని సూచించారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టులో రైతులకు ఎకరాకు రూ. 6లక్షలు చెల్లించారని, ఈ ధరలకు రైతులకు ఎక్కడా భూములు దొరకడం లేదన్నారు. మల్లన్నసాగర్ రైతులకు కూడా ఎకరాకు 12లక్షలు చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. కొండపోచమ్మ ప్రాజెక్టులో కూడా లొసుగులు ఉన్నాయని, నోటీసులు ఇవ్వకుండా ఎలా ప్రాజెక్టును నిర్మిస్తారని ఆయన ప్రశ్నించారు. దీనిపై హైకోర్ట్ కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించిందని గుర్తు చేశారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో మాఫియాల రాజ్యం నడుస్తుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టీఎన్ఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భూమయ్యయాదవ్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, నాయకులు బుద్ధ మహేందర్, శేఖర్‌గుప్త, వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్త, హరి ఉన్నారు.

అభివృద్ధికి దిక్సూచి ఇర్కోడ్

• నేడు గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభించనున్న మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట రూరల్: ప్రజల పట్టుదల, స్థానిక నాయకుల కృషి ఫలితంగా సిద్దిపేట మండలంలోని ఇర్కోడ్ గ్రామం అభివృద్ధికి మారుపేరుగా రూపుదిద్దుకుంటున్నది. సర్పంచ్ మారెడ్డి వినీత, మండల మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు మారెడ్డి రవీందర్‌రెడ్డి కృషికి మంత్రి సహకారం తోడైంది. దీంతో గ్రామం నలుమూలల అభివృద్ధికి బాటలు వేశారు. హరితహారంలో భాగంగా మొక్కలు నాటి సంరక్షించడం, ఇంకుడు గుంతలు, సీసీ రోడ్లు, పశువుల పాకల నిర్మాణం, గ్రామ పంచాయతీ భవనం నిర్మించుకోవడంలో రాష్ట్రంలో ఈ గ్రామం ఆదర్శంగా నిలిచింది. మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవతో క్షేత్ర స్థాయి అధికారుల పని తీరుతో గ్రామం అభివృద్ధి బాటలో పయనిస్తున్నది. శనివారం భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఇర్కోడ్‌లో పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. సిద్దిపేట జిల్లాలో ఇర్కోడ్ అభివృద్ధికి దిక్సూచిగా నిలిచింది.

గ్రామ పంచాయతీ భవన నిర్మాణం

నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మించాలని గ్రామస్థుల కోరడంతో మంత్రి హరీశ్‌రావు ఉపాధి నిధుల నుంచి రూ.13లక్షలు మంజూరు చేశారు. అనంతరం గ్రామాభివృద్ధి తీరును చూసి పంచాయతీ భవనం కోసం ప్రత్యేక నిధుల నుంచి రూ. 10లక్షలు విడుదల చేశారు. భవనాన్ని సకల సౌకర్యాలతో నిర్మించారు. సర్పంచ్ మారెడ్డి వినీతరెడ్డి ప్రత్యేక చొరవతో పంచాయతీ ఆవరణలో చిన్న కుండీల్లో వివిధ రకాల పూల మొక్కలు ఏర్పాటు చేసి భవన ఆవరణను సుందరంగా తీర్చిదిద్దారు. సమావేశాలు నిర్వహించినప్పుడు ప్రజలు కూర్చునేందుకు సరిపడా ఆవరణను ఏర్పాటు చేశారు.

సిద్దిపేట మండలంలోని ఇర్కోడ్‌లో ప్రజాప్రతినిధుల సహకారం, ప్రజల పట్టుదలతో అభివృద్ధి ఉరకలేస్తున్నది. శనివారం భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఇర్కోడ్‌లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న సందర్భంగా జిల్లాలో అభివృద్ధికి దిక్సూచిగా నిలిచిన ఈగ్రామం గురించి 'ఆంధ్యజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం...


పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్లు

గిడ్డంగి నిర్మాణం

రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేసేందుకు గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రం వద్ద రూ. 30 లక్షలతో గిడ్డంగి నిర్మించారు. రైతుల అవసరాలను బట్టి ధాన్యాన్ని నిల్వచేసుకునే అవకాశం కూడా ఉంది. దీనిని మంత్రి హరీశ్‌రావు ప్రారంభించనున్నారు.



పాఠశాలలో మోడల్ టాయిలెట్లు

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఫలితాలు సాధిస్తారనడానికి ఇర్కోడ్ పాఠశాల నిదర్శనం. ఈ పాఠశాలలోని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నందుకు మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక నిధులు నుంచి రూ.3 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో డిజిటల్ క్లాస్ రూంలు ఏర్పాటు చేశారు. నూతన సాంకేతికత అందిపుచ్చుకునేందుకు కంప్యూటర్ శిక్షణ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతున్నది. ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు చేసిన రూ. 2.10 లక్షలతో పాఠశాల ఆవరణలో మోడల్ టాయిలెట్లు నిర్మించారు.

సామూహిక గొర్రెల షెడ్లు

పరిసరాల పరిశుభ్రత పాటించడంలో గొర్రెలు షెడ్ల నిర్మాణం ప్రధాన సమస్యగా మారిందని స్థానిక నేతలు గ్రామ శివారులో సామూహిక గొర్రెల షెడ్లు నిర్మించారు. గొర్రె కాపరులకు ఇబ్బంది కల్గకుండా రాత్రి వేళలో గొర్రెలను సంరక్షించుకునేందుకు ఒకే దగ్గర 21 గొర్రెల షెడ్లు నిర్మించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఒక్కో షెడ్‌కు రూ. 50 వేలు మంజూరయ్యాయి.

సీసీ కెమెరాల ఏర్పాటు

గ్రామంలోని ప్రతి విధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా వ్యవస్థను పటిష్టం చేశారు. గ్రామంలో నేరాలు, దొంగతనాలు, అసాంఘీక కార్యకలాపాలను అరికట్టేందుకు ఈ కెమెరాలు దోహదపడుతున్నాయి. రూ.5 లక్షలతో 34 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కెమెరాల్లో రికార్డయిన దృశ్యాలను పర్యవేక్షించేందుకు గ్రామ పంచాయతీ భవనంలో ఎల్‌ఈడీ టీవీని ఏర్పాటుచేశారు. ఇర్కోడ్ సీసీ కెమెరాల ఫుటేజ్‌లను వైఫై కెబుల్ ద్వారా సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్‌కు, సీపీ కార్యాలయంలోని సీసీ టీవీ కంట్రోల్ రూంకు అనుసంధానించారు. దీంతో గ్రామంలో నేరాలు అసాంఘీక కార్యకలాపాలు పూర్తిగా తగ్గాయి. సిద్దిపేట, మెదక్ ప్రధాన రహదారిపై ప్రయాణించే ప్రతి వాహనం వివరాలు ఈ కెమెరాల్లో రికార్డవుతున్నాయి.


పాఠశాలలో నిర్మించిన మోడల్ టాయిలెట్లు


సబ్బుతో ప్లేట్లు, చేతులు కడుగుతున్న విద్యార్థులు


పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో విదేశీ బృందం

ఇబ్రహింపూర్ పాఠశాలకు స్వచ్ఛపురస్కార్

సిద్దిపేట రూరల్: రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు దత్తత గ్రామమైన ఇబ్రహీంపూర్ మరో అరుదైన పురస్కారం దక్కించుకుంది. తాగునీరు, పరిశుభ్రత, విద్యార్థుల నైపుణ్యం, మరుగుదొడ్ల వాడకం, నిర్వహణ తీరులో ఇబ్రహీంపూర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ 2016కు ఎంపికైంది. ఇప్పటికే ఎన్నో అవార్డులు పొంది ఆదర్శంగా నిలుస్తున్న ఇబ్రహీంపూర్‌కు మరో అవార్డు దక్కడంతో గ్రామస్థులు, నాయకులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. గ్రామ ప్రజలు ఇబ్రహీంపూర్ అభివృద్ధికి తోడ్పడుతూ తమ పిల్లలు చదువుతున్న పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కృషి చేశారు. ప్రతి నెలా పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహిస్తూ పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ తదితర అంశాలపై ఉపాధ్యాయులతో చర్చిస్తుంటారు. పాఠశాల ఉపాధ్యాయుల ప్రత్యేక చొరవతో విద్యార్థులు పరిశుభ్రత పాటించడంలో ముందుంటున్నారు. చేతులు సబ్బుతో శుభ్రం చేసుకుని, తమ చుట్టూ పరిసరాలను శుభ్రం చేస్తూ, హరితహారంలో భాగంగా నాటిన మొక్కల సంరక్షిస్తూ ఇతర గ్రామాల విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. మంత్రి హరీశ్‌రావు చొరవతో పాఠశాలలో మరుగుదొడ్లు, వంట గది నిర్మించారు. డైనింగ్‌హాల్, నీటి సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు.



విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వాటర్‌ఫిల్టర్, నల్లాల వద్ద ఏర్పాటు చేసిన బోర్డు, మరుగుదొడ్డిలో ఏర్పాటు చేసిన వెస్ట్రన్ బేసిన్, చెత్త వేయడానికి విద్యార్థులు తీసిన గుంత

పురస్కారానికి ఎంపిక

ఈ పురస్కారం కోసం దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తారు. 2014 సంవత్సరం నుంచి ఈ అవార్డును జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర జాతీయ స్థాయిల్లో ప్రభుత్వ పాఠశాలలకు అందిస్తున్నారు. కాగా 2016కు గానూ ఈ పాఠశాల ఎంపికైంది.

రెండో రోజూ వైభవంగా ప్రతిష్ఠోత్సవాలు

• ఘనంగా గణపతిహోమం, రుద్రహవనం

• భగవన్నామస్మరణతో పులకించిన భక్తులు

చేర్యాల: చేర్యాల మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. రెండో రోజు శుక్రవారం వేదబ్రాహ్మణులు దేశపతి రామచంద్రమూర్తి, మర్మాముల రామచంద్రమూర్తి ఆధ్వర్యంలో దేశపతి లలితామతిశర్మ, దేశపతి రాంమ్మూర్తి, పార్నంది ఆంజనేయశర్మ, గౌరీభట్ల నాగరాజుశర్మ తదితరులు దేవతాసుప్రభాతం, మంటపపూజ, స్థాపిత దేవతామూలమంత్ర హవనములు, గణపతి హోమం, రుద్రహవనం, ధాన్యాధివాసము, శయ్యాధివాసము, పుష్పాధివాసము, మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు.

నేడు కొడకండ్ల సిద్ధాంతి రాక

ఈ వేడుకలకు కొడకండ్ల సిద్ధాంతి పాలకుర్తి నృసింహారామ సిద్ధాంతి శనివారం హాజరుకానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ఆలయాల్లో దేవతామూర్తులను ప్రతిష్ఠించిన ఆయన ఈ ఆలయంలోనూ అయ్యప్ప, అన్నపూర్ణ సహిత కాశీవిశ్వనాథ, రమా సహిత సత్యనారాయణ, గణపతి, వల్లీ సమేత సుబ్రహ్మణ్య, మాలిక పురోత్తమ్మ విగ్రహాలకు ప్రాణ, యంత్ర ప్రతిష్ఠ చేయనున్నారు.


జలాధివాసం పూజలు నిర్వహిస్తున్న వేదబ్రాహ్మణులు